


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 191 వెల : 4 శుక్రవారం 27 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12






● యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి ● డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి ● అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

**హైదరాబాద్,జూన్ 26:** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చుడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర మిగతావి 2లో

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్

# సంచలన నిర్ణయం

☛పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన

☛జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ



**బీజింగ్, జూన్ 26:** చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం మిగతావి 2లో



# నగరంలో ఆషాడ బోనాల సందడి

- గోల్కొండలో తొలి బోనం సమర్పించిన కవిత

వివరాలు 2లో

## నిజామాబాద్ పసుపుబోర్డు

# రైతులకు గర్వకారణం

● 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా

● నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి




**నిజామాబాద్,జూన్26:** నిజామా బాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజా మాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు మిగతావి 2లో

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి




**రాయ్‌పూర్, జూన్ 26:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో ఉన్నారన్న సమాచారంతో డిస్టిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) మిగతావి 2లో

## ప్రాజెక్టుల నిర్వహణలో

# సర్కార్ నిర్లక్ష్యం

● జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం

● బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్ 26:** ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా మిగతావి 2లో



## పార్లమెంట్ ఎప్పటికీ

# సుప్రీం కాదు

దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య

**ముంబై, జూన్ 26:** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజా స్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి.

మిగతావి 2లో

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

- ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం




**న్యూఢిల్లీ, జూన్ 26:** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

- అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం



**న్యూఢిల్లీ, జూన్ 26:** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాది స్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు మిగతావి 2లో

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

- చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి‘ అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ‘నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలని పించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం‘అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. ‘మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం‘ అని అన్నారు.

# షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేకపోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం జరిగింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

# ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వ్టటెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷-లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

(మొదటి పేజీ తరువాయి)

కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ‘ చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి‘ అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

- చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



ములుగు,జూన్26: తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ‘ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,‘ అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం‘ అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ‘ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,‘ అని అన్నారు.ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ‘ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి‘ అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్‌ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్‌ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్‌ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్‌లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్-ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్‌ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్-ఎస్ ని చేరుకోవ డానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్స్‌పరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్‌ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్‌ఎస్ చేరుకు న్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

# ఆదివాసీల హక్కుల బాధ్యత మంత్రి సీతక్కదే

- అణచివేత నుంచి వారిని కాపాడాలి
- మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన

ములుగు,జూన్26: ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్‌ఆర్‌ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు.

# నగరంలో ఆషాడ బోనాల సందడి

- గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత

హైదరాబాద్,జూన్ 26: ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

# నిజామాబాద్ పసుపు బోర్డు రైతులకు గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి


(మొదటి పేజీ తరువాయి)

నారాయణపుర్, కొండగావ్ ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్ ఫోర్స్) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళామావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒక ఇన్సాస్ రైఫిల్, ఆయుధంతో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# మరో మూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

- ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్26: మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్‌ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి



వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం



**బేగంపేట్, జూన్ 26 :** బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి రావాలంటూ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఆలయ అధికారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు..తలసాని శ్రీనివాసఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అధికారులు . అమ్మవారి కళ్యాణానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బం దులకు గురికా ండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికాం లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, ఆలయ ట్రస్టీ చైర్మన్ సాయిబాబా గౌడ్, శేషుకుమారి, ఈవో మహేందర్ గౌడ్, సూపరిం టెండెంట్ హైమావతి, అమీర్‌పేట డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయ కులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, బలరాం, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఎత్తు పెంచడంతో వర్షం నీరు ఇండ్లలోకి వస్తుందని గ్రామస్థుల ధర్నా



**ఆదిలాబాద్:** జిల్లాలో కురుస్తున్న వర్షాలకారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జైనథ్ మండల కేంద్రంలో కురిసిన వర్షానికి నీరు ఇళ్లల్లోకి రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఎత్తు పెంచడంతో వర్షపునీరు ఇళ్లలోకి చేరింది. దీంతో బాధితులు గురువారం ఉదయం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బాధితులకు బీఆర్ఎస్ కార్యకర్తలు మద్దతు ఇచ్చారు. అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడం తో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వర్షం నీరు, మురికి నీరు సాఫీగా వెళ్లడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో వల్ల ఇరువైపులా వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని గ్రామస్థులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

## ఇకపై ద్విచక్ర వాహనాలకూ టోల్ ఫీజు.. త్వరలో ప్రకటన.



**ఢిల్లీ** జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ద్విచక్ర వాహనాలకు టోల్ నుంచి మినహాయింపు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఇకపై టూవీలర్స్ కూడా టోల్ కట్టాల్సి ఉంటుందట. ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. త్వరలోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే ద్విచక్ర వాహనదారుల నుంచితీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉంది.

## యువత మాదక ద్రవ్యాలు వాడితే భవిష్యత్ అంధకారమే : జడ్జి ఎన్.ప్రశాంతి



**మధిర, జూన్ 26 :** యువత మాదక ద్రవ్యాలు వాడితే భవిష్యత్ అంధకారమేనని, కావునా వాటిని వాడకుండా ఉండాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎన్.ప్రశాంతి అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడులో షేర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. డ్రగ్స్ తయారు చేయడం, రవాణా చేయడం, వినియోగించడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో గమనించాలన్నారు. వారు చెడు వ్యసనాల వైపు మళ్లకుండా మొదట్లోనే గుర్తించాలన్నారు.యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని, నేరాల్లో ఇరుక్కుని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఉద్యోగులు, ప్రజలు మాదక ద్రవ్యాలు వాడే వాళ్లని ప్రోత్సహించవద్దని, ఒకవేళ వాడిన వారు మారడానికి ఉన్న అవకాశాలు అన్నింటినీ పరిశీలించి వారికి అవగాహన కల్పించాలన్నారు. మారకద్రవ్యాలు విక్రయిస్తూ పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు గోపాలరావు, స్థానిక మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు, పారాలీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణవ్యాప్తంగా ఆర్టీవో కార్యాలయాలు, సరిహద్దు చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు

**హైదరాబాద్** తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాలోని ఆర్టీవో కార్యాలయాలు, సరిహద్దుల్లోని చెక్‌పోస్టులపై ఏక కాలంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు గురువారం దాడులు చేశారు. హైదరాబాద్ నగర పరిధిలోని ఉప్పల్, తిరుమలగిరి, కామారెడ్డి పెద్దపల్లి జిల్లాల్లోని రోడ్డు రవాణాశాఖ కార్యాలయాలను కలుపుకుని ఏకంగా 18 ఆఫీసులపై మూకుమ్మడిగా అధికారులు దాడులు చేశారు. ఈ మేరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు తొత్తులుగా మారిన ఆర్టీవో ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉప్పల్, తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయాలపై ఏసీబీ అధికారుల మెరుపు దాడులు చేశారు. ఏకంగా కార్యాలయం గేట్ మూసివేసి తిరుమలగిరిలో 10, ఉప్పల్‌లోమరో 10 మంది ఆర్టీవో ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరిణామంతో ఆర్టీవో కార్యాలయం పరిధిలో అప్పటి వరకు గుమిగూడిన ఏజెంట్లు అంతా.. అక్కడి నుంచి పరారయ్యారు. ఇక అయితే, డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ టెస్ట్, వాహనాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వాహనదారులు ఆకస్మిక ఏసీబీ రెయిడ్స్ కారణంగా కార్యాలయంఎదుటవారు గంటలకొద్దీ నిరీక్షిస్తున్నారు.

## బీజేపీ రాష్ట్ర చీఫ్ సంచలన కామెంట్స్.. అవినీతికి ఆద్యుడు ఎంపీ రాజా

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్**



**చెన్నై:** కంటికి కనిపించని, గాలిలో కూడా అవినీతికి పాల్పడి కటకటాలు లెక్కించిన డీఎంకే ఎంపీ ఎ.రాజా అవినీతికి ఆద్యుడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన విమర్శించారు. టి.నగర్‌లోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం కమలాలయంలో బుధవారం ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్ళిన సమరయోధుల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు నయినార్ నాగేంద్రన్ నివాళులర్పించారుఅనంతరం 1975 జూన్ 25వ తేదీ అమలుపరిచిన ఎమర్జెన్సీ గురించి ముద్రించిన 'ఎమర్జెన్సీ డైరీ' ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కించపరచేలా ఎ.రాజా మాట్లాడటంపై స్పందించిన నయినార్ నాగేంద్రన్, కేంద్రంలో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో వున్న సమయంలో డీఎంకే నుంచి మంత్రిగా వ్యవహరించిన ఎ.రాజా స్పెక్ట్రమ్ కుంభకోణానికి పాల్పడి జైలు పాలై ప్రజలచేత ఛీ కొట్టించుకున్నారని విమర్శిం చారు.గత నాలుగేళ్ళుగా రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం, మహిళలపై వేధింపులు, దోపిడీ, దొంగతనాలు అధికమయ్యాయని నాగేం ద్రన్ ఎద్దేవా చేశారు. నేరాలు, అవినీతికి దాసోహ మై ప్రజా ధనాన్ని దోచుకోవడంలో ప్రావీణ్యుడైన ఎ.రాజాతనను తానిమర్చిపోయి ఇతరుల నువిమర్శి స్తున రును నయినార్ నాగేంద్రన్ ఖండించారు.

## కేసీఆర్ దమ్మెంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుంది

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్:** కేసీఆర్ దమ్మెంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారు కాబట్టే ఈ రోజు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడంతోపాటు పింఛన్ల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆబిడ్స్ జనరల్ పోస్టాఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబునాయుడును పిలిచి ప్రజాభవన్‌లో బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అన్నారు.2016లో పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్‌గౌడ్, రూప్‌సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలి



**హైదరాబాద్, జూన్ 26:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపు, రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు.కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు..రాజ్యాంగపరమైన అవరోధాలు అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు.ఫీజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బాకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, రాజ్యాంగపరమైన అవరోధాలుమూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హాస్టల్, ఫీజు రియింబర్స్‌మెంట్, గురుకులాలు ఏర్పాటు పెట్టాలన్నారు. అలాగే సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## 29న అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు గ్రాండ్ ఓపెనింగ్ : కిషన్ రెడ్డి



**నిజామాబాద్,** కేంద్ర హోంమంత్రి అమిత్ షా 29 తేదీన నిజామాబాద్ కు రానున్నారని, ఆయన చేతుల మీదుగా పసుపు బోర్డును గ్రాండ్ గా ఓపెనింగ్ చేస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ పసుపు రైతుల ఆకాంక్ష పసుపు బోర్డు కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. అనేక పార్టీలు హామీలు ఇచ్చారు. కానీ ఎంపీ అరవింద్ కృషి, ప్రధాని మోదీ ఆశీస్సులతో పసుపు బోర్డు ఏర్పాటు చేశారన్నారు. పసుపు బోర్డుకు సంబంధించి కార్యక్రమాలకు కేంద్రంగా నిజామాబాద్ ను ఎంపిక చేయడం గొప్ప నిర్ణయమన్నారు.పసుపు ఎక్కువ ఉత్పతి చేసే ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల్లో బోర్డు ఏర్పాటు కోసం అడిగారని, కానీ ప్రధాని మాత్రం నిజామాబాద్ లోనే ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జిల్లా వాసులకు గొప్ప బహుమతి అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రైతు బిడ్డను బోర్డు చైర్మన్ ను చేయడం గొప్ప నిర్ణయం. జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రెండు రోజుల్లో కార్యరూపం దాల్చనుందని, ఘనంగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. నిజామాబాద్ రైతు ఉద్యమాలకు కేంద్ర బిందువు.. చైతన్యానికి ప్రతీక అన్నారు. రైతు సమస్యల మీద పోరాటం గొప్పదన్నారు. రైతులతో నిజామాబాద్ పట్టణం 29న మమేకం కానుందన్నారు. కార్యాలయం ప్రారంభం, లోగో ఆవిష్కరణ తర్వాత రైతుల సభను ఉద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు.బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కు కాలేదని భావిస్తే సీబీఐ కి ఫోన్ ట్యాపింగ్ కేసు ఇవ్వాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. సిబిఐ చేత దర్యాప్తు చేయాలని బీజేపీ పిటిషన్ వేసిందని, సరిగా జరగని ఎడల న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ అయినట్లు చెప్పారు. వ్యాపారులు, సినిమా వాళ్లు, మీడియా వాళ్ళను వదలకుండా అందరి ఫోన్లు ట్యాప్ అయ్యాయన్నారు. వ్యక్తి స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికి లేదన్నారు. దేశంలో ఇంతటి దారుణం మరొకటి లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీ అరవింద్, పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డి, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వేములవాడ ఆలయ అధికారుల శుభవార్త.. గోవుల పంపిణీ.. కానీ వారికి మాత్రమే



**వేములవాడ** తెలంగాణ , కరీంగనర్ జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం కోడెమొక్కులకు ప్రసిద్ధి చెందింది. భక్తులు తమ కోర్కెలు తీర్చినందుకు కృతజ్ఞతగా రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకుంటారు. అలా ఆలయంలో వందల సంఖ్యలో కోడెలు ఉంటాయి. ఈక్రమంలో వేములవాడ రాజేరాజేశ్వర స్వామి ఆలయ ఇన్‌ఛార్జ్ ఈవో రాధాబాయి కీలక ప్రకటన చేశారు. రైతులకు ఇది శుభవార్త అని చెప్పవచ్చు. కోడెలు పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ వివరాలు..వేములవాడ తిప్పాపూర్‌లో ఉన్న గోశాలలోని సుమారు 250 కోడెలను పంపిణీ చేసేందుకు ఆలయ అధికారులు సిద్ధమయ్యారు. మరో మూడు రోజుల్లో అనగా జూన్ 29న కోడెలు పంపిణీ చేయనున్నట్లు రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్‌ఛార్జ్ ఈవో రాధాబాయి తెలిపారు. అయితే అర్హులైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులకు మాత్రమే ఈ కోడెలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి అర్హులైన రైతులు కోడెలు పొందడం కోసం.. ఆన్‌లైన్ ద్వారా.. వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు.కోడెలు పొందాలనుకునే రైతులు.. పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్‌తో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఇందుకు గాను రైతులు.. చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులకు మాత్రమే కోడెలు పంపిణీ చేస్తామని.. ఇవి జియో ట్యాగింగ్ కలిగి ఉన్నాయని ఆలయ అధికారులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి అర్హత కలిగిన రైతుల అప్లై చేసుకోవాలని సూచించారు.కొన్ని రోజుల క్రితం వేములవాడ ఆలయంలో గోవులు వరుసగా మృత్యువాతపడటం రాష్ట్రంలో కలకలం రేపింది. దీనిపై భక్తులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు .మృత్యువాత పడటం ఈ క్రమంలో రేవంత్ సర్కార్ గోవుల మృతిపై స్పందిస్తూ.. కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా గోవుల సంరక్షణ కోసం పశు సంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం దగ్గరలో 4 గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలానే రాష్ట్రంలోని పలు ఆలయాల్లో భక్తులు సమర్పించే కోడెల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. వేములవాడ సమీపంలో 100ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే వీటి పనులు ప్రారంభం కానున్నాయని సమాచారం.

## సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు.. కీలక విషయాలు వెల్లడించిన ఎస్పీ



**గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంచలనంగా మారిన గద్వాల సర్వేయర్ హత్య కేసు విచారణ ముగిసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావువిలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించారు. హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన బ్యాంకు మేనేజర్ తిరుమలరావు కు కర్నూల్ కు చెందిన ఇదే బ్యాంకులో స్వీపర్ గా పనిచేస్తున్న సుజాతతో అక్రమ సంబంధం ఉండేదని, ఆ తర్వాత సుజాత కూతురు ఐశ్వర్యతో కూడా వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వస్తున్న సందర్భంలో ఐశ్వర్యకు గద్వాలకు చెందిన తేజేశ్వర్ తో కు పెళ్లి ఫిక్స్ అయ్యింది. దీంతో చేజేశ్వర్ ను చంపేందుకు పెళ్లి నిశ్చయం జరిగినప్పటి నుంచి స్కెచ్ వేశాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు.తేజేశ్వర్ ను ఎలాగైనా హతమారిస్తే ఐశ్వర్యతో తన వివాహేతర సంబంధం కొనసాగించవచ్చునని బ్యాంకు మేనేజర్ తిరుమల్ రావు ప్లాన్ వేసుకున్నాడు. ఈ క్రమంలో ఐశ్వర్యకు పెళ్లి అయిన నెలకి తన భర్తను హతమార్చడానికి ప్లాన్ వేసింది. దీంతో బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఐశ్వర్య ఇద్దరు కలిసి జీవించాలని సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తేజేశ్వర్ ను హతమార్చేందుకు తన వద్దకు బ్యాంకు లోన్ కోసం వచ్చిన వ్యక్తులతో సుజాత కూతురు ఐశ్వర్యతో కూడా వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వస్తున్న సందర్భంలో ఐశ్వర్యకు గద్వాలకు చెందిన తేజేశ్వర్ తో కు పెళ్లి ఫిక్స్ అయ్యింది. దీంతో చేజేశ్వర్ ను చంపేందుకు పెళ్లి నిశ్చయం జరిగినప్పటి నుంచి స్కెచ్ వేశాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు.తేజేశ్వర్ ను ఎలాగైనా హతమారిస్తే ఐశ్వర్యతో తన వివాహేతర సంబంధం కొనసాగించవచ్చునని ఒప్పందం కుదుర్చుకున్నాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు. అనంతరం తేజేశ్వర్ పై దాడఅనంతరం రక్తపు మరకలు అంటుకున్న తమ బట్టలి చేసేందుకు సుపారీ గ్యాంగ్ ప్రయత్నించినప్పటికీ కుదరకపోవడంతో పొలం సర్వే చేయాలని తేజేశ్వర్ ను ఒక కారులో తీసుకొని వెళుతున్న సందర్భంలో డ్రైవర్ పక్కన కూర్చున్న తేజశ్వర్ ను వెనక సీట్లో కూర్చున్న వ్యక్తులు కతితో దాడి చేసి చంపారు.అనంతరం రక్తపు మరకలు అంటుకున్న తమ బట్టలు విప్పేసి కాలువలో పడేశారు. ప్లాన్ ప్రకారం ముందుగానే తెచ్చుకున్న కొత్త బట్టలు వేసుకున్నారు. తేజేశ్వర్ ను హతమార్చిన తర్వాత లడక్ ట్రిప్ వెళ్లేందుకు ఇద్దరు ప్లాన్ వేసుకున్నారని, ప్రస్తుతం బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఐశ్వర్యతో పాటు సుఫారి గ్యాంగ్ సభ్యులతో కలిసి మొత్తం ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. అలాగే హత్యకు ఉపయోగించిన కారు, కొడవళ్ళు 2, కత్తి, 10 మొబైల్స్, జిపిఎస్ పరికరంతో పాటు 1,20,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులను మహబూబ్ నగర్ జైలుకు తరలించినట్లు ఎస్పీ టి.శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ముగిసిన అంబుబాచీ మేళా

## తెరుచుకున్న కామాఖ్యా ఆలయ ద్వారాలు



**గౌహతి:** నీలాచల కొండపై ఉన్న కామాఖ్యా దేవి ఆలయ( ద్వారాలను ఇవాళ తెరిచారు. అంబుబాచి మేళా సందర్భంగా నాలుగు రోజుల పాటు ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. అంబుబాచి మేళాను ప్రతి ఏడాది నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. కామాఖ్య అమ్మవారి రుతుస్రావం సందర్భంగా ఆ సమయంలో ఆలయాన్ని మూసివేస్తారు. ఆదివారం మూసిన ద్వారాలను ఇవాళ తెరిచారు. జూన్ 22వ తేదీ నుంచి మేళా సందర్భంగా అస్సాం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గత నాలుగు రోజుల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు కామాఖ్యా అమ్మవారిని దర్శించుకున్నారు. నిబృత్తి సందర్భంగా ఆలయ ద్వారాలను తెరిచినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తన ఎక్స్ లో పోస్టు చేశారు. భారతదేశ సౌభాగ్యం కోసం అమ్మకు ప్రార్థన చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరినీ దీవించాలని, నాగరికతను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరుకున్నారు. అంబుబాచి మేళ సమయంలో ఆలయం వద్ద వీఐపీ లేదా వీవీఐపీ సేవలు ఉండవు. భక్తుల సందర్శన కోసం బ్రహ్మపుత్ర నదిలో ప్రత్యేక బోట్లను ఏర్పాటు చేశారు.

## సంచలనం సృష్టించిన నవ వరుడు హత్య

## కేసులో 9 మంది నిందితుల అరెస్ట్



**జోగులాంబ గద్వాల :** తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసును జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావుతో కలిసి తేజేశ్వర్‌ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడయ్యింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి కారు, రెండు ఎరుకలి కొడవళ్లు, కత్తి, రూ. 1.20 లక్షల నగదు, పది మొబైల్ పోన్లు , జీపీఎస్ ట్రాకర్‌ను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

## దోమలపెంటలో తప్పిన పెను ప్రమాదం..

## శ్రీశైలం వెళ్తున్న మినీ బస్సు బోల్తా



**అమ్రాబాద్:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంటలో పెనుప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఓ మినీ బస్సు దోమలపెంట వద్ద బోల్తాపడింది. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌కు చెందిన 40 మంది భక్తులు ఓ ప్రైవేటు మినీ బస్సులో శ్రీశైలానికి బయల్దేరారు. దోమలపెంట బస్టాండ్ వద్ద బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనం అదుపు తప్పింది. దీంతో అదుపుచేసే క్రమంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బస్సు ఢీకొట్టింది. అప్పటికీ ఆగని బస్సు కొంతదూరం వెళ్లి బోల్తా పడింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో క్షతగాత్రు లను దోమలపెంట జెన్‌కో దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**చెన్నూర్** పట్టణంలోని 11వ వార్డు కమటంవాడలో 20 రోజుల నుంచి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు నిరసన తెలిపారు. తాగునీటి సమస్యపై మున్సి పాలిటీ అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నా పట్టి ంచుకోవడంలేదని మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ఉన్న బోరు బావి విద్యుత్ మోటారు చెడిపోవడంతో తాము గత 20 రోజుల నుంచి తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. చెడిపోయిన బోరుబావి విద్యుత్ మోటార్‌కు మరమ్మతులు జరిపించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరితే కోరితే సుద్దాల ప్రశాంత్, కమటం మనోహర్ అనే వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించారని తెలిపారు. ప్రతిరోజు రూ. 700 ఖర్చుతో ఉదయం , సాయంత్రం రూ. 1,400 తో రెండు వాటర్ ట్యాంకర్లను తెప్పించుకొని నీటి అవసరాలను తీర్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ స్పందించి వెంటనే బోరుబావికి మరమ్మ తులుజరిపించితాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

## అలకనంద నదిలో పడిన బస్సు.. ఇద్దరు

## మృతి, 10 మంది యాత్రికులు మిస్సింగ్



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్(లో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అలనకంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇంకా పది మంది యాత్రికుల ఆచూకీ తెలియడంలేదు. టెంపో ట్రావెలర్ వాహనంలో వెళ్తున్న భక్తుల బస్సు నదిలో పడినట్లు పోలీసులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ నుంచి గౌచార్ మార్గమధ్యంలో ఉన్న బ్రదీనాథ్ జాతీయ రహదారిపై గోల్‌తిర్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి రిలీఫ్, రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. నది నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. రుద్రపయాగ్ దగ్గర ఓ మృతదేహాన్ని గుర్తించారు. గాయపడనవారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన సత్యేంద్ర సింగ్ భండారి తెలిపారు. ప్రమాద సమయంలో టెంపోలో డ్రైవర్‌తో సహా 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 7.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. భక్తులు బద్రీనాథ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. టెంపోలో ఉన్నవారంతా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నుంచి చార్‌థామ్ యాత్రకు వచ్చారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : గద్వాల కలెక్టర్ సంతోష్




**జోగులాంబ గద్వాల:** జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులు గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. మత్తుపదార్థాలు అమ్మే వారి గురించి సమాచారం అందించడం పౌరుల బాధ్యతగా పేర్కొన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువతకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. 17నుంచి 18 ఏళ్లలోపు యువత డ్రగ్స్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఈ దశలో వారికి సరైన మార్గదర్శకం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కఠినమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సునంద, డీఎంహెచ్‌వో సిద్ధప్ప, డీఎస్పీ మొగులయ్య, ఎక్సైజ్, పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యువకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ ఉద్యోగి ఆత్మహత్య కేసులో కీలక విషయాలు



**మియాపూర్** ఐటీ ఉద్యోగి ఆత్మహత్య కేసు లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐటీ ఉద్యోగి అనిల్ అమిత్ చౌద కు ప్రేమించిన అమ్మాయితో కొద్ది రోజుల క్రితమే ఎంగేజ్‌మెంట్) జరిగింది. నవంబర్‌లో పెళ్లి చేయాలని పెద్దలు నిశ్చయించారు. ఇంతలోనే ఎంజరిగిందో ఏమో అనిల్ ఆత్మహత్య చేసుకున్నాడు. మొదట యువతి వేరే కులం కావడంతో అనిల్ కుటుంబసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినా.. చివరికి ఒప్పుకున్నారు. అయితే వివాహం అయిన తర్వాత వేరుగా ఉందామని యువతి చెప్పడంతో అనిల్ కుటుంబసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మనస్థాపంతో అనీల్ ఆత్మహత్య.. ఈ క్రమంలో రెండు వైపుల ఒత్తిళ్లతో మనస్థాపంతో అనీల్ ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ ఉద్యోగిగా అనిల్ అమిత్ చౌద పనిచేస్తున్నాడు. నవంబర్‌లో జరగనున్న వివాహం కారణంగా అనిల్ కొంత నిరాశతో ఉన్నాడని అతని తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గదిలోకి వెళ్లి చూడగా షాక్. కాగా హైదరాబాద్, హఫీజ్‌పేట్‌లోని లక్ష్మీ ప్రియ నివాసంలో తల్లిదండ్రులతోపాటు అనిల్ అమిత్ చౌద (30) నివాసముంటున్నాడు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇటీవల అనిల్‌కు ఓ యువతితో ఎంగేజ్‌మెంట్ జరిగింది. వివాహం నవంబర్‌లో చేయాలని పెద్దలు నిశ్చయించారు. అయితే, ఇంతలో ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ, మంగళవారం (24వ తేదీ) రాత్రి ఇంట్లో గదిలోకి వెళ్లి అనిల్ తలుపు వేసుకున్నాడు. ఉదయం ఎంతసేపటికి అనిల్ తలుపు తెరవకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు తలుపు బద్దలు కొట్టారు. యువతి చెప్పడంతో అనిల్ కుటుంబసభ్యులు తీరా గదిలోకి వెళ్లి చూడగా ఒక్కసారిగా షాక్ అయ్యారు. తమ కుమారుడు అనిల్ సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనిల్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు.. అతడికి ఈ పెళ్లి ఇష్టం లేదా. బలవంతంగా ఎంగేజ్‌మెంట్ చేశారా.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



**నారాయణపూర్ :** మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులకు కంచుకోట అయిన అబుజ్‌మడ్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్‌తో పాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన ప్రమాదం పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలోనే బలగాలు, మావోలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో డీఆర్‌జీ నారాయణపూర్, కొండగావ్, ఎస్‌టీఎఫ్ అబుజ్‌మడ్ ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఇటీవల కొంతకాలంగా వందలాది మంది మావోలు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో లక్ష్యాన్ని చేరుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ వెళ్తున్నది. ఇప్పటికే మావోయిస్టు అగ్రనేతలు సైతం ఎన్‌కౌం టర్‌లో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే

## ట్యాంక్‌బండ్‌పై అర్ధరాత్రి వరకు వ్యాపారాలు వద్దు.



**హైదరాబాద్** పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని గాంధీనగర్ సబ్ డివిజన్ ఏసీపీ ఎ.యాదగిరి హెచ్చరించారు. రాత్రి సమయంలో 12గంటల కంటే ముందు తమ షాపులను మూసివేయాలని లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం దోమలగూడ పీఎస్ పరిధిలోని లోయర్‌ట్యాంక్‌బండ్ జగదీష్ మందిర్‌లో ట్యాంక్‌బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏసీపీ యాదగిరి, ట్యాంక్‌బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం. రమేష్?రాం, బీఎంఎస్ నాయకులు శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ యాదగిరి మాట్లాడుతూ... ట్యాంక్‌బండ్‌పై లావాదేవీలు జరిపే స్ట్రీట్ వెండర్స్ తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఎలాంటి గొడవలు జరిగినా స్ట్రీట్ వెండర్సే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ట్యాంక్‌బండ్‌పై దాదాపు 95మంది జీవనాధారం కోసం పనిచేస్తున్నారని, కానీ రాత్రి 12గంటల తరువాత ఎలాంటి గొడవలు, ఇబ్బందులు వచ్చినా వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. వీధివ్యాపారులు జాగ్రత్తగా ఉండి నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై శ్రీనివాసరెడ్డి, ట్యాంక్‌బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లంపేట రమేషరాం, బీఎంఎస్ నాయకులు శంకర్, కార్యకర్తలు విశ్వనాథ్, నాగరాజు, రమేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై యువతి హల్‌చల్.. నిలిచిన రైళ్లు



**హైదరాబాద్, :** రంగారెడ్డి జిల్లా నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నిలిపిన యువతి హల్‌చల్ చేసింది. గమనించిన నాగులపల్లి గ్రామస్థులు.. యువతి నడుపుతున్న కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కారును రైలు పట్టాలపై వేగంగా నడుపుతూ ఆమె ముందుకు వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో ప్రయాణించే రైల్వే పైలెట్లకు సమాచారం అందించారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లను నిలిపివేయగా.. కొన్ని గంటలపాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నాగులపల్లి సమీపంలో యువతి హల్‌చల్ చేసింది. రైలు పట్టాలపై కారు నడిపింది. ఈ విషయాన్ని గ్రామస్థులు గమనించారు. వెంటనే ఆ యువతి వద్దకు వెళ్లి.. కారును పక్కకు తీయాలని సూచించే ప్రయత్నం చేశారు. కానీ.. ఈ నేపథ్యంలో రైలులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు సదరు మహిళపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని.. రైలు పట్టాలపై కారు నిలిపిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. కానీ ఇటీవల ఆమెను విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. నాగులపల్లి- శంకర్‌పల్లి మధ్య సుమారు ఏడు కిలోమీటర్ల మేర రైలు పట్టాలపై ఆమె కారు నడిపిందన్నారు. అయితే ఆమె మద్యం సేవించడం లేదా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా? పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. లేకుంటే మరేమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందుకోసం మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే రీల్స్ కోసమే ఆమె ఈ నిర్వాకానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె చేసిన ఈ పని కారణంగా.. రెండు గంటలపాటు రైళ్లు ఆ మార్గంలో ఆగిపోయాయని పోలీసులు చెప్పారు.

## ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయని రాజ్‌నాథ్ సింగ్




**క్వింగ్‌డోవ్:** షాంఘై సహకార సంస్థ ఆధ్వ్యంలో జరుగుతున్న సమావేశాల్లో రూపొం దించిన సంయుక్త డిక్లేరేషన్ పై సంతకం చేసేందుకు భారత్ నిరాకరించింది. ఆ డిక్లరే షన్‌పై సంతకం చేయబోమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. చైనాలోని క్వింగ్‌డావోలో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన గురించి ఆ డిక్లరేషన్‌లో ప్రస్తావన చేయని కారణంగా.. ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయడంలేదని మంత్రి రాజ్‌నాథ్ వెల్లడించారు. ఉగ్రవాద అంశం పై సమావేశాల్లో చర్చించారు. ఈ నేపధ్యంలో జాయింట్ డిక్లరేషన్ సమర్పించారు. కానీ ఉగ్రవాదంపై ఇండియా వ్యక్తం చేసిన అభిప్రాయాలను దాంట్లో పేర్కొనలేదు. అయితే భారత్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. జాయింట్ డిక్లరేషన్‌ను నిలిపివేశారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ ఆరోపిస్తున్నది. ఎస్సీవో డిక్లరేషన్‌లో బలో చిస్తాన్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావించారు. మార్చిలో హైజాక్ అయిన జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఘటనను ఖండించారు. కానీ ఆ డాక్యుమెంట్ నుంచి పెహల్గామ్ దాడి విషయాన్ని తొలగించారు. దీంతో రాజ్‌నాథ్‌తో పాటు భారత బృందం ఆ డిక్లరేషన్‌ను వ్యతిరేకించింది.

## భార్య చూస్తుండగానే.. బిల్డింగ్‌పైనుంచి
# దూకి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య

**హైదరాబాద్:** గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న నిఖిల్ మదన్ ఆత్మహత్య చేసుకున్నారు. భార్య టీవీ చూస్తుండగా తాను ఉంటున్న 17వ అంతస్తు బాల్కనీ నుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఢిల్లీకి చెందిన నిఖిల్ మదన్ (37) గచ్చిబౌలిలోని ఐఎస్‌బీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. భార్య ప్రేరణతో కలిసి ఐఎస్‌బీ క్వార్టర్స్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్య ప్రేరణ టీవీ చూస్తుండగా తాను ఉంటున్న 17వ అంతస్తు బాల్కనీ నుంచి కిందికి దూకాడు. దీంతో తీవ్రంగా గాయపడిన నిఖిల్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం



నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. నిఖిల్ గత కొంతకాలంగా మానసిక కుంగుబాటుకు చికిత్స తీసకుంటున్నారు. అదే అతని ఆత్మహత్యకు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# సుప్రీం లీడర్ ఎక్కడ..? ఆందోళనలో ఇరాన్ ప్రజలు

**ఇజ్రాయెల్-ఇరాన్** యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెరపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మాత్రం ఇప్పటి వరకూ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం కావడంతో ఖమేనీ సురక్షితమైన బంకర్‌లోకి వెళ్లినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తన ఫ్యామిలీతో కలిసి అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఖమేనీ తలదాచుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ అమల్లోకి వచ్చి.. యుద్ధం ముగిసినప్పటికీ ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో 'ఖమేనీ ఎక్కడ..?' అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆయన అదృశ్యంపై ఇరాన్ ప్రజలు, నేతల్లో ఆందోళనలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఖమేనీనే తమ టార్గెట్ అంటూ ఇజ్రాయెల్‌తోపాటూ అటు అమెరికా కూడా హెచ్చరించడంతో ఆయన బాహ్య ప్రపంచంతో



సంబంధాలు తెంచుకున్నట్లు తెలుస్తోంది. తన ఉనికి ఎవరికీ తెలియకూడదని ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌కు కూడా దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఓ టీవీ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఖమేనీ కార్యాలయంలోని సీనియర్ అధికారి మెహదీ ఫజేలీని సుప్రీం లీడర్ ఆచూకీ గురించి ప్రశ్నించారు. 'సుప్రీం లీడర్ ఖమేనీ గురించి ఆందోళనలను వ్యక్తమవుతున్నాయి..? ఆయన ఆచూకీ గురించి చెప్పగలరా..? అని ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'మనమందరం ఆయన కోసం ప్రార్థిద్దాం. సుప్రీం లీడర్ రక్షణకు బాధ్యులుగా ఉన్న వారు తమ విధులు నిర్వహిస్తున్నారు' అంటూ సమాధానమిచ్చారు. అయితే, ఖమేనీ అదృశ్యంపై ఓ కీలక అధికారి మాట్లాడుతూ.. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటికీ సుప్రీం లీడర్‌ను అంతం చేసేందుకు ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. అందుకే ఆయన సెక్యూరిటీ ప్రొటోకాల్స్ మరింత కఠినం చేసినట్లు వెల్లడించారు. అందుకే ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించట్లేదని వివరించారు.

# రీల్స్ పిచ్చి.. 13వ అంతస్తుపై నుంచి పడి యువతి మృతి

**బెంగళూరు** ప్రస్తుత సమాజంలో రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. ప్రతి ఒక్కరి వద్దా స్మార్ట్ ఫోన్లు ఉండటంతో.. రాత్రికి రాత్రే స్టార్స్ అయిపోవాలని చూస్తు న్నారు. ఇందుకోసం సోషల్ మీడియాను విచ్చల విడిగా వాడేసుకుంటున్నారు. ఎక్కడున్నాం.. ఏం చేస్తున్నాం..? అవేవీ పట్టించుకోకుండా ప్రాణాలకు తెగించి ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నారు. తాజాగా కర్ణాటకలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. 20 ఏళ్ల యువతి రీల్స్ చేస్తూ 13వ అంతస్తు నుంచి పడి ప్రాణాలు కోల్పోయింది. యువతి తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకునేందుకు బెంగళూరు లోని పరప్పన అగ్రహారా లో నిర్మాణంలో ఉన్న ఓ భవంపైకి వెళ్లింది. పార్టీ మధ్యలో యువతి రీల్స్ కోసం టెర్రస్‌పైకి వెళ్లింది. అక్కడ వీడియో తీసుకుంటూ కాలుజారి 13వ అంతస్తు నుంచి కిందపడింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఘటన అనంతరం ఆమె స్నేహితులు అక్కడి నుంచి



వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలు బీహార్‌కు చెందిన యువతి అని, నగరంలోని ఓ షాపింగ్ మార్ట్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనను అసహజ మరణం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా.. అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం.

**ఫ్లోరిడా** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు.'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి



వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 41 ఏండ్ల తర్వాత..1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం: బ్లాక్ బాక్స్‌లోని డేటా డౌన్లోడ్


**న్యూఢిల్లీ,** జూన్ 26: అహ్మదాబాద్‌లో కుప్పకూలి దగ్ధమైన ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌తోపాటు కాక్ పిట్ వాయిస్ రికార్డర్‌కు సంబంధించిన డేటా డౌన్లోడ్ ప్రక్రియ ముగిసిందని కేంద్ర ప్రభుత్వం గురువారం వెల్లడించింది. ప్రస్తుతం ఆ డేటాను విశ్లేషిస్తున్నామని తెలిపింది. అయితే విమాన ప్రమాదంలో బ్లాక్‌బాక్స్‌తోపాటు కాక్ పిట్ వాయిస్ రికార్డర్‌లు దెబ్బ తిన్నాయి. ఈ నేపథ్యంలో వాటిలోని డేటా బయటకు తీయటం కష్టతరంగా మారింది. దీంతో కేంద్రం వాటిని అమెరికాకు పంపి.. అందులోని డేటాను వెలికి తీసే ప్రయత్నాలను చేపట్టిందంటూ పలు వార్తా కథనాలు వెలువడ్డాయి. కానీ, వాటిలోని మొత్తం డేటాను సురక్షితంగా వెలికి తీయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విజయం సాధించింది. దీంతో ఈ విమాన ప్రమాదానికి గల కారణాలు మరికొన్ని రోజుల్లో ప్రజలకు తెలియనున్నాయి. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే ఆ విమానం బీజే హాస్టల్‌పై కూలిపోయి..



దగ్ధమైంది. ఈ ప్రమాదలో ఒకరు మినహా మిగిలిన 241 మంది మరణించారు. విమాన సిబ్బంది 12 మంది మృతి చెందారు. హాస్టల్ భవనంపై విమానం కూలిపోవడంతో 34 మంది విగత జీవులయ్యారు. ఈ ఘటన అనంతరం బ్లాక్ బాక్స్ హాస్టల్ భవనంపై దొరికింది. అలాగే కాక్ పిట్ వాయిస్ రికార్డర్ శిథిలాల కింద లభ్యమైంది. అయితే ఇవి దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో వీటిలోని డేటాను సురక్షితంగా వెలికి తీయగలమా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అలాంటి వేళ.. వీటిలోని డేటాను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వెలికి తీసింది.

# పహల్గాం ప్రస్తావన లేకుండానే ఎస్సీవో పత్రం.. సంతకం చేయని రాజ్‌నాథ్ సింగ్

**ఢిల్లీ** చైనాలోని కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశానికి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. గల్వాన్ లోయ ఘటన తర్వాత ఆయన చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ సమావేశంలో ఇటీవలే పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ మాట్లాడారు. దీనికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా వివరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం భారత్ హక్కు అంటూ కుండ బద్దలు కొట్టారు. అయితే, సమావేశం అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంతో దానిపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేశారు. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. 'కొన్ని దేశాలు



సీమాంతర ఉగ్రవాదాన్ని ఒక విధాన పరికరంగా మలుచుకున్నాయి. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నాయి. అలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదు. అటువంటి దేశాల చర్యలను ఏ మాత్రం ఉపేక్షించకూడదు. అలాంటి వాటిని ఎస్సీఓ ఖండించాలి. శాంతి, ఉగ్రవాదం ఎప్పటికీ కలిసి ఉండలేవు. విధ్వంసాలకు కారణమయ్యే ఆయుధాలు ఉగ్రవాదుల చేతుల్లో ఉండకూడదు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు నిర్ణయాత్మకమైన చర్య అవసరం. దుష్టశక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా ఐక్యం కావాలి' అంటూ ఆయా సభ్య దేశాలకు రాజ్‌నాథ్ పిలుపునిచ్చారు.

# చర్లపల్లి-సుబేదార్‌గంజ్ మధ్య ప్రత్యేక రైళ్లు.. రిషికేశ్‌కు కూడా

**చర్లపల్లి** నుంచి ఉత్తరప్రదేశ్‌లోని సుబేదార్‌గంజ్, యశ్వంత్‌పూర్ నుంచి రిషికేశ్‌కు ప్రత్యేక రైళ్లకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక రైళ్లను తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ రైళ్లు గురువారం ఆగస్టు 2వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని చెప్పింది. సుబేదార్‌గంజ్-చర్లపల్లి (04121) రైలు జులై 31 వరకు రాకపోకలు సాగిస్తుందని.. ప్రతి గురువారం మధ్యాహ్నం 3.50గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని చెప్పింది. చర్లపల్లి-సుబేదార్‌గంజ్ (04122) రైలు ఈ నెల 28 నుంచి ఆగస్టు 2 వరకు అందుబాటులో ఉంటుందని.. ప్రతి శనివారం ఉదయం 4.30 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని పేర్కొంది. ఈ రైలు రెండువైపులా ఫతేపూర్, గోవింద్‌పురి, పొఖ్రాయాన్, ఒరాయ్, విరంగన లక్ష్మీబాయి, బీనా, రాణి కమలాపతి, ఇటార్సీ,



జుజార్‌పూర్, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల, పెద్దపల్లి, కాజీపేట్ స్టేషన్‌లలో ఆగుతాయని వివరించింది. ఈ రైలులో థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. యశ్వంత్‌పూర్-యోగ్ నగరి రిషికేష్ (06597) ఈ నెల 26 నుంచి జులై 3 వరకు ప్రతి గురువారం నడుస్తుందని.. కాచిగూడలో రాత్రి 8.50గంటలకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రిషికేష్-యశ్వంత్‌పూర్ (06598) మధ్య ఈ నెల 28 నుంచి జులై 5 వరకు నడుస్తుందని.. ప్రతి శనివారం సాయంత్రం 5.55గంటలకు బయలుదేరి.. సోమవారం 7.45గంటలకు గమ్యస్థానం చేరుతుందని వివరించింది. ఈ రైలు యెహలంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, డోన్, కర్నూల్ సిటీ, కాచిగూడ, కాజీపేట, బల్హార్షా, నాగ్‌పూర్, భోపాల్, బీనా జంక్షన్, వీజీఎల్ ఝాన్సీ, గ్వాలియర్, ఆగ్రా కాంట్, మథుర, నిజాముద్దీన్, మథుర, తాజ్‌ప్రిన్, తాజీ నగర్, ఘాజీ, రూర్కీ, హరిద్వార్ స్టేషన్లలో రైలు ఆగుతుందని తెలిపింది. ఈ ప్రత్యేక రైళ్లలో ఏసీ ఫస్ట్ క్లాస్, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే వివరించింది.

# ఒట్టి చేతులతో చిరుతపులితో పోరాటం

**ఉత్తరప్రదేశ్** తనపై దాడికి దిగిన చిరుతపులితో ఓ యువకుడు యుద్ధం చేశాడు. ఒట్టి చేతులతో దాన్ని మట్టి కరిపించాడు. రక్తం పారుతున్నా కూడా వదలకుండా దానితో పోరాటం చేశాడు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లో సోమవారం చోటుచేసుకుంది.



అటవీ శాఖ అధికారుల కథనం ప్రకారం.. ఉత్తర ప్రదేశ్, లఖీమ్ పుర్ ఖేరీ జిల్లా గిరిధరీ పూర్వ గ్రామానికి చెందిన 35 ఏళ్ల మిహీలాల్ అక్కడి ఇటుకల బట్టీలో పని చేస్తున్నాడు. రోజులాగే సోమవారం కూడా ఇటుకల తయారీలో నిమగ్నమై ఉన్నాడు. అతడికి కొంత దూరంలో మరికొంత మంది పని చేస్తున్నారు. ఇటుకల బట్టీలోని చిమ్నీలో ఓ చిరుతపులి దాక్కుని ఉంది. ఆ విషయం తెలియని మిహీలాల్ ఇటుకల బట్టీ దగ్గరకు వెళ్లాడు. లోపల నక్కి ఉన్న చిరుతపులి అతడ్ని చూసింది. బయటకు ఠక్కున వచ్చింది. మిహీలాల్‌పై దాడి చేయటం మొదలెట్టింది. అయితే, చిరుతను చూసి అతడు భయప డలేదు. ఒట్టి చేతుల్తో దాంతో పోరాటం చేయటం మొదలెట్టాడు. మిహీలాల్‌పై చిరుత దాడి గురించి కొద్దిసేపటికే పక్కన ఉన్న వాళ్లకు తెలిసిపోయింది. వెంటనే అతడికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. ఇటుకలతో పులిపై దాడి చేశారు. అయినా ఆ చిరుత అతడ్ని విడిచిపెట్టలేదు. కొన్ని నిమిషాల పాటు పోరు నడిచింది. ఆ తర్వాత చిరుత నుంచి తప్పించుకున్న మిహీలాల్ అరటి తోట వైపు పరుగులు తీశాడు. చిరుత కూడా అతడిని వెంబడించింది. అరటి తోటలోకి వెళ్లిన తర్వాత ఆ వ్యక్తి చిరుత నుంచి తప్పించుకున్నాడు. జనాల దాడిలో తీవ్రంగా గాయపడ్డ చిరుత మాత్రం తోటలోనే ఉండిపోయింది. చిరుత గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం వెళ్లింది. వారు హుటాహుటిన అరటి తోట దగ్గరకు వచ్చారు. దాన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆ చిరుత అటవీ శాఖ వారిపై కూడా దాడి చేసింది. ఫారెస్ట్ రేంజర్ కుమార్ దీక్షిత్, రేంజర్ న్రిపేంద్ర చతుర్వేది, పోలీస్ అధికారి రామ్ సజివాన్, గ్రామస్తుడు ఇక్బాల్ ఖాన్ చిరుత దాడిలో గాయపడ్డారు.

# ఆ సభలో ఎమ్మెల్యేలకు అవమానం.. రఘురామ ఏమన్నారంటే

**అమరావతి:** సుపరిపాలన తొలి అడుగు సభలో ప్రోటోకాల్ పాటించలేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు అన్నారు. ఈ సభలో ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందని తెలిపారు. కలెక్టర్ కంటే ఎమ్మెల్యే ప్రోటోకాల్ పెద్దదని గుర్తుచేశారు. ఈ విషయాన్ని గమనించకుండా కలెక్టర్, ఎస్పీ, ఎంపీని ఒక దగ్గర కూర్చోబెట్టి, మరో దగ్గర కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిపి ఎమ్మెల్యేలను కూర్చోపెట్టారని చెప్పారు. ఇవాళ(గురువారం) ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్లో రఘురామ కృష్ణమరాజు నేతృత్వంలో పిటిషన్ల కమిటీ సమావేశం జరిగింది. ప్రభుత్వం నిర్వహించిన ఈ సభలో ప్రోటోకాల్ నిబంధనలను ఎందుకు పాటించలేదని రఘురామ ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను కూడా ఆహ్వానించాలని కోరారు. ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తానని తెలిపారు. ఇది మొదటి తప్పుగా భావిస్తున్నామని అన్నారు. ఈ సభకు తాను వెళ్లలేదు.. కానీ వెళ్లి ఉంటే మాత్రం సీటింగ్ విధానం చూసి బయటకు వచ్చేవాడినని చెప్పుకొచ్చారు. చాలా మంది ఎమ్మెల్యేలు తమకు అవమానం జరిగిందని తనతో చెప్పుకోవడంతోనే మాట్లాడుతున్నానని వెల్లడించారు రఘురామ కృష్ణమరాజు సైబర్ క్రైమ్, బెట్టింగ్ యాప్‌లపై చర్చ...పిటిషన్ కమిటీలో సైబర్ క్రైమ్, బెట్టింగ్ యాప్‌లపై చర్చించామని రఘురామ కృష్ణమరాజు తెలిపారు. సైబర్ క్రైమ్‌లు ఏపీలో బాగా పెరిగిపోతున్నాయని చెప్పారు. ఎంతోమంది బాధితులు తమకు ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. పిల్లలు, మహిళలు కూడా



బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారని చెప్పుకొచ్చారు. లోన్ యాప్‌లో మొదట రూ. 10 వేలు ఇచ్చి.. ఆ తర్వాత రూ. 20,000 కట్టాలని వేధిస్తున్నారని అన్నారు. ఏపీలో ఆన్‌లైన్ జూదం నివారణకు ఎలాంటి చట్టాలు అమలు చేయాలనే విషయంపై చర్చించామని తెలిపారు. శాసనసభ పనిదినాలు పెంచాలనే పిటిషన్‌లు కూడా ప్రజల నుంచి వస్తున్నాయని వెల్లడించారు రఘురామ కృష్ణమరాజు. ఇకపై ప్రతీ 15రోజులకోసారి పిటిషన్ల కమిటీ సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రఘురామ కృష్ణమరాజు మాటిచ్చారు. తెలంగాణలో బెట్టింగ్ యాప్‌ల బారిన పడి 960 మంది మరణించారని.. . ఏపీలో ఎంతమంది నష్టపోయారో తెలియదు, లెక్కలేదని చెప్పారు. ప్రతిరోజు సైబర్ క్రైమ్‌కి 700 ఫిర్యాదుల వరకు వస్తున్నాయని.. అందులో ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు అవుతున్నాయో తెలియదని అన్నారు. సైబర్ క్రైమ్ కేసుల విషయంలో ప్రజలు స్వయంగా నిలదీయాలని చెప్పారు. ఏపీ పోలీసులకు పరుగు పందెంలో మాత్రమే గెలిస్తే సరిపోదని.. ఐటీ నాలెడ్జ్ కూడా అవసరమని సూచించారు. అలాంటి వారిని పోలీస్ శాఖలో తీసుకోవాలని.. అప్పుడే సైబర్ క్రైమ్‌లు అదుపులోకి వస్తాయని రఘురామ కృష్ణమరాజు పేర్కొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్‌ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్డు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది.




# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు



- పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం
- జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

**న్యూఢిల్లీ,జూన్26:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది.

# యుద్ధభూముల్లో జీవితపోరాటం

బాంబుల దాడులు, సైనిక బలగాల కవాతు విన్యాసాలు, సైరన్ల హెచ్చరికలు, నగరాల విధ్వంసాలు.. ఇలాంటి అత్యంత భయానక వాతావరణంలోనూ తమ జీవనపోరాటం కోసం ఆరోగ్య సంరక్షకులుగా, నిర్మాణాల కూలీలుగా, తాపీ మేస్త్రీలుగా, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ఎందరో భారతీయులు గత కొన్నేళ్లుగా మనుగడ సాగిస్తున్నారు. అక్కడి యూనివర్శిటీల్లోనూ ఎందరో భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య కొన్ని రోజులపాటు యుద్ధం బీభత్సంగా సాగింది. ప్రవాస భారతీయులను స్వదేశానికి రప్పించాలన్న బాధ్యతతో భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధు పేరుతో అక్కడి భారతీయులను తరలించడం ప్రారంభించింది. పొరుగు దేశాలైన శ్రీలంక, నేపాల్ వాసులకు కూడా ఆపరేషన్ సింధు సహకరిస్తోంది. ఇప్పటివరకు ఇరాన్ నుంచి 2858 మందిని, ఇజ్రాయెల్ నుంచి 818 మందిని కేంద్ర ప్రభుత్వం రప్పించ గలగడం హర్షించదగిన చొరవే. అయితే గత కొన్నేళ్లుగా ఆ దేశాల్లో వివిధ వృత్తులు, ఉద్యోగాలు చేస్తూ బతుకుతున్న వారు మాత్రం తిరిగి భారత్‌కు రావడానికి ఇష్టపడడం లేదు. దేశాల యుద్ధం కన్నా తమ జీవన పోరాటం ముఖ్యమన్న అభిప్రాయం వారిలో కనిపిస్తోంది. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక అభివృద్ధి దేశంగా ఎదుగుతున్న భారత్‌లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కొందరు ఆ దేశాలే తమ జీవనోపాధికి గమ్యస్థానాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. భారత ప్రభుత్వానికి ఇదో పెద్ద సవాలు. దేశంలో పౌరుల భద్రతకు ఢోకా లేదని, ఇతరత్రా సహకారం లభిస్తుందన్న కేంద్ర ప్రభుత్వ హామీలు ఉంటున్నా దాని ప్రభావం ఎంతవరకు పనిచేస్తుందో ప్రశ్నార్థకం. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కేవలం 10 నుంచి 12 శాతం మంది మాత్రమే స్వదేశం భార త్‌కు తిరిగి వస్తున్నారని ఇజ్రాయెల్ లోని ప్రవాస భారతీయ ప్రతినిధులు చెబుతున్నారు. ఇజ్రాయెల్‌లో 15,000 మంది భారతీయులు ఆరోగ్య సంరక్షకులుగా ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో చాలామంది తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు చెందినవారే. ఇజ్రాయెల్‌లో తెలంగాణ ఆరోగ్య సంరక్షకులు నెలకు రూ. 1,50,000 వరకు సంపాదిస్తున్నారు. ఆహారం,



వసతి తదితర సౌకర్యాలు వీరికి ఉచితంగా లభిస్తున్నాయి. ఇటువంటి సౌకర్యాలు స్వదేశం భారత్‌లో తమకు లభిస్తాయా అన్న ప్రశ్న ఎదురవుతోంది. 'సంఘర్షణ అన్నది తమకు కొత్తేమీ కాదు. హమాస్, హెజ్బొల్లా, హౌతీస్ ఇలా ఎన్నో ఉగ్రవాద గ్రూపుల నుంచి నిత్యం తమకు సంఘర్షణలు ఎదురవుతూనే ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్ ఐరన్‌డ్రోమ్ మమ్మల్ని నిత్యం రక్షిస్తోంది. స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, అపార్టుమెంట్లు ఇలా ప్రతిచోట భూగర్భ బంకర్లు ఉన్నాయి. అందువల్ల మా భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదు' అన్న నమ్మకం ప్రవాస భారతీయుల్లో కనిపి స్తోంది. ఇక విద్యార్థుల చదువుల విషయానికొస్తే ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో చదువులకయ్యే ఖర్చు భారత్‌తో పోలిస్తే చాలా తక్కువ. ఒక్క ఇరాన్‌లోనే 4000 మంది భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. వీరిలో సగానికి సగం మంది కశ్మీర్ విద్యార్థులే. భారత్‌లో ఎంబిబిఎస్ సీటు ప్రైవేట్ కాలేజీల్లో సంపాదించాలంటే రూ. కోటి వరకు ఖర్చు పెట్టవలసివస్తుంది. అదే ఇరాన్‌లో మొత్తం ఎంబిబిఎస్ కోర్సుకు రూ. 30 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. దీనికి కారణం ఇరాన్‌లో యూనివర్శిటీలకు అక్కడి ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోంది. 2023 లో భారత్ ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం ఫలితంగా నిర్మాణ రంగం, నర్సింగ్‌ల్లో భారత కార్మికుల కోటా పెరిగింది. నెలవారీ వేతనాలు రూ. లక్ష దాటాయి. దీనికి తోడు వైద్య బీమా వంటి సౌకర్యాలు లభిస్తున్నాయి. ఇటువంటి ప్రయోజనాలు భారత్‌లో లభిస్తాయని ఊహించడం కష్టమే. ఇదిలా ఉండగా యుద్ధం జరిగే ప్రాంతాల్లో ఉద్యోగాలు, వృత్తులు చేయడం ప్రాణాలతో చెలగాటం. కానీ దీనికి ప్రవాసీయులు భయపడడం లేదు. పైగా యుద్ధం జరిగే చోట పనులు చేస్తే తమకు ఎక్కువ ఆదాయం లభిస్తుందని చెబుతున్నారు. స్వదేశంలో లభించే ఆదాయం కన్నా ఏడాదిలో ఐదు రెట్లు ఆదాయం సంపాదించవచ్చని అంటున్నారు. యుద్ధాల బాధితులమని వారు ఆవేదన చెందడం లేదు. అలా తమను గుర్తించవద్దని స్పష్టం చేస్తున్నారు. ఇటువంటి ప్రవాస భారతీయుల్లో అనేక మంది ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడిన వారే కావడం గమనార్హం. స్వదేశంలో తమకు తగిన వేతనాలు ఎక్కువగా లభిస్తాయన్న ఆశ వారిలో కలగడం లేదు. అందుకే ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధోన్మాద దేశాలైనప్పటికీ, తమ బతుకులకు ఆసరా కల్పించే దేశాలన్న నమ్మకం వారిలో కనిపిస్తోంది. ఇక భారతీయులను తరలించే రిస్కు ఆపరేషన్లు కూడా వారికి కొత్తేమీ కాదు. 2023 ఏప్రిల్ మే నెలల్లో 3000 మంది కన్నా ఎక్కువ మంది భారతీయులు సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరీ ద్వారా విమానాల్లో భారత్‌కు తరలి వచ్చారు. అంతకు ముందు 1990లో మొదటి గల్ఫ్ యుద్ధంలో భారతీ యులను తరలించడం జరిగింది. 2015 లో యెమెన్ నుంచి ఆపరేషన్ రాహత్ పేరున, అలాగే 2022లో ఉక్రెయిన్ నుంచి భారతీయ పౌరులను తరలించే ప్రయత్నాలు జరిగాయి. యుద్ధ భూముల్లో వ్యక్తిగత భద్రత కన్నా ఆర్థిక భద్రత, కుటుంబ సంక్షేమం ప్రాధాన్యాలుగా ఉంటున్నాయి.

## పేద వర్గాలకి రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి భూమిలేని నిరుపేదలకు భూమిని కేటాయించాలి భారతీయ భీమ్ సేన సంఘం డిమాండ్




**అనంతపురం : 26:** భూమిలేని నిరుపేదలకు భూమి కేటాయించాలని భారతీయ భీమ్ సేన సంఘం జై భీమ్ రామాంజనేయులు మరియు రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజి నేయులు మాట్లాడుతూ బి కే ఎస్ మండల వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఒకే కుటుంబం లో తెలివైనవారు బాగా పరిష్కారం లేకుండా ఒకరే ఆన్లైన్ చేసుకుంటున్నారని అలాగే సాగు చేసుకుంటున్న నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి రాజకీయ వత్తులకు లొంగకుండా నిరుపేదలను గుర్తించి భూ పంపిణీ కార్యక్రమం చేయాలని మంచి ప్రభుత్వం మంచి పరిపాలన అంటున్న కూటమి ప్రభుత్వం వారు నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామస్థాయిలో మూడు సెంట్లు ఇళ్లస్థలాలు ఇస్తామనిమభ్యపెడుతున్నారని అలాగే గ్రామాలలో రెండు మూడు ఎకరాలు నిరుపేద లకు కేటాయించాలని మీడియా ద్వారా తెలియజేస్తూ ఈ భూ సమస్యలని క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యత కుటుంబాలకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మార్వో శ్రీధర్ మూర్తికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు ఎమ్మార్వో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి భూ సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులకు నిరుపేద బాధితులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుక్కయ్య సముద్రం వరకూటి కాటమయ్య. కొర్రపాడు నాగేంద్ర భారతీయ భీమ్ సేన నియోజకవర్గ అధ్యక్షులు కనంపల్లి ఓబులపతి. కొర్రపాడు భూ బాధితులుపాల్గొన్నారు

## అల్లూరు జిల్లాలో 22,483 పాఠశాలలకు దూరం



**అల్లూరి జిల్లా :28** అల్లూరి జిల్లాలో22483 మంది పాఠశాలలకు దూరం గా ఉన్నారని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు మీడియాకు తెలిపారు. జిల్లాలోని,3023 విద్యాలయాల్లో 1,93,582 మంది విద్యార్థులు చేరవలసి ఉండగా ఇప్పటివరకు 1,71,099 మంది చేరారని తెలిపారు. మిగిలిన విద్యార్థులు ఇళ్లకు టీచర్స్ వెళ్లి పేరెంట్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అందర్నీ పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు.

## అల్లూరి: సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూడండి



**అల్లూరిజిల్లా :28.** రంపచోడవరంలో రెవెన్యూ సిబ్బందితో ఎమ్మెల్యే శిరీష దేవి సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదలకు చేరుకొని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. రికార్డులలో భూమి ఎక్కువ ఉండటంతో కొంత మంది పేద రైతు కుటుంబాలు తల్లికి వందనం పథకానికి దూరం అయ్యార ని భూమి రికార్డులు సరిచేయాలని కోరారు. అన్నదాత సుఖీభవ అర్హులైన వారందరికీ అందాలని సూచించారు.

## బస్ కోసం వెయిటింగ్ చేసే ప్రయాణికుల ఇబ్బందులు



**అల్లూరు జిల్లా :28** ఏలేశ్వరం బస్సు డిపోలో, అడ్డతీగల,వై రామవరం, రాజోమంగి, ప్రయాణం చేసే ప్రయాణికులు సమయానికి బస్సులు రాకపోవడంతో, కాంప్లెక్స్ లో వేచియున్న ప్రయాణికులకు కనీసం ఒక ఫ్యాన్ కూడా సరిగ్గా పనిచేయటం లేదని, దీనివలన ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యను ఆర్టీసీ సిబ్బంది వెంటనే స్పందించాలని, ప్రయాణికులు కోరడమైనది.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా జరుగుతున్న ఆదోని మున్సిపల్ షాపుల వేలం వాయిదా వేయాలి



**ఆదోని :** ఆదోనిలో ప్రస్తుతం రైల్వే స్టేషన్ రోడ్డు మరియు సట్టా బజార్లో ఉన్నటువంటి 37 మున్సిపల్ షాపుల వేలం చడీచప్పుడు కాకుండా పెద్దగా ప్రచారం లేకుండా, ముఖ్యంగా సోషల్ మీడియాలో ప్రచారంచేయకుండా వేలం వేయటం ఇది కొందరికి లబ్ధి చేకూరే విధంగా జరుగుతున్న కుట్రగా కనిపిస్తుంది. దీనిపై నేడు గౌరవనీయులైన రాయలసీమ మున్సిపల్ ఆర్ జె డి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. వారి పరిశీలిస్తున్నారు. ఖచ్చితంగా మున్సిపాలిటీ ఆదాయం పెరిగే విధంగా ఈ యొక్క వేలాలను వాయిదా వేస్తే చాలామంచి ధరకు షాపులు అమ్ముడుపోయి మున్సిపల్ ఆదాయం పెరిగే అవకాశం ఉంది కాబట్టి ఆదోని మున్సిపల్ కమిషనర్ గారు దీనిపై దృష్టి సారించి వెంటనే షాపుల వేలాలను వారం రోజులు వాయిదా వేసి ఎక్కువమంది పాల్గొనే విధంగా అవకాశం కల్పించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా బలవంతంగా వేలంవేస్తే,ప్రభుత్వ పెద్దలను, ఉన్నతాధికారులను కలిసి ఖచ్చితంగా ఈ వేలాలను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని,ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టినందుకు సంబధిత అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ముందడుగు వేసే విధంగా కృషి చేస్తామనిహెచ్చరిస్తున్నాము.ఎ.నూర్ అహ్మద్,యమ్.యహెచ్.పి.సమితి రాష్ట్ర కార్యదర్శి,ఆదోని.

## అల్లూరు జిల్లాలో వర్షపాతం వివరాలు



**అల్లూరి జిల్లా :28** అల్లూరు జిల్లాలో గడిచిన 24 గంటలు నమోదు వర్షం పాత వివరాలను జిల్లా వాతావరణ శాఖ అధికారి దివాకర్ గురువారం తెలిపారు. అడ్డతీగల 15.2, వైరామారంలో 22.4, దేవీపట్నంలో 18.6, రంపచోడవరం లో 23.8, కూనవరంలో 35.2, ఎటపాకలో 22.4, జి మాడుగులు 26.2, ముంచింగు పుట్ట 28.4, పాడేరులో 14.2 mm కాగా మిగిలిన మండలాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది అన్నారు.

# పూరీ జగన్నాథుడి పవిత్ర రథోత్సవం

**(27 జూన్ నుంచి 05 జూలై 2025 వరకు ఘనంగా పూరీలో నిర్వహించే "జగన్నాథ రథయాత్ర" శుభ సందర్భంగా)**

జగన్నాథ్ అంటే 'విశ్వ ప్రభువు' అని అర్థం చేసుకుంటున్నాం. జగత్తును పాలించే జగన్నాథుడు కొలువైన పుణ్యక్షేత్రంగా పూరీని దర్శించుకుంటున్నాం.ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన వేడుకగా రథోత్సవం అనేక వేల సంవత్సరాలకు ముందే 12వ శతాబ్దంలో మొదలైందనని విశ్వసిస్తారు. బ్రహ్మ, స్కంద, పద్మ పురాణాల్లోనే రథయాత్ర గురించి స్పష్టం చేయబడింది.ఏ ఆలయ గర్భగుడిలోని ప్రతిష్టించిన విగ్రహాలను కదపకుండా ఊరేగింపుల్లో ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగిస్తారు. కానీ పూరీ క్షేత్రంలో సాక్షాత్తు గర్భగుడిలా ఉన్న దేవుళ్లను బయటకు తీసి రథయాత్రకు సిద్ధం చేస్తారు. ప్రతి ఏట మూడు కొత్త రథాలను తయారు చేసి యాత్రకు వాడతారు. ప్రతి ఏట ఒడిసాలోని పూరీ పుణ్య క్షేత్రంలో ఘనంగా నిర్వహించే "జగన్నాథ రథయాత్ర"కు లక్షలాదిగా భక్తులు హాజరు కావడం, రథాన్ని లాగడం, రథ చక్రాలను స్పర్శించడం, బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడిని కనులారా దర్శించుకోవడం ఓ ప్రత్యేక ఆచారంగా వస్తున్నది.

**జగన్నాథ రథయాత్ర విధానం:**

జూన్ 12, 2025న స్నాన పూర్ణిమ గడియల్లో ముగ్గురు దేవతలను 108 కుండల పవిత్ర జలంతో స్నాన ఆచారం ప్రారంభమై, దాదాపు 15 రోజుల పాటు దృష్టికి దూరంగా అనవాసర అనే ఏకాంతవాసం చేయిస్తారు. తర్వాత 27 జూన్న రథ యాత్ర ప్రారంభం, ఆలయం శుభ్రపరిచే గుడించా మార్జన కార్యక్రమాన్ని జూన్ 26న, ప్రధాన యాత్ర హేరా పంచమి (01 జూలై), తిరిగి రథం ఊరేగింపును బహుద యాత్రగా జూలై 4న, 5 జూన్న 208 కిలోల ఆభరణాలతో అలంకరించాన్ని సునా బేషాగా, ప్రధాన ఆలయానికి తిరిగి వెళ్లడాన్ని నీలాద్రి బిజయ్గా పాటిస్తూ రథోత్సవం ముగుస్తుంది. శ్రీకృష్ణుడి అవతారమైనా జగన్నాథుడి దివ్య దర్శనానికి రథయాత్ర వేడుక వేదిక అవుతున్నది. పూరీ ఆలయంలో కొలువైన జగన్నాథుడు, తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రల దర్శనానికి కేవలం హిందువులను మాత్రమే అనుమతిస్తారు. హిందూయేతర భక్తులకు దర్శనం ఇవ్వడానికి నేరుగా జగత్ ప్రభువే రథంలో పురవీధులకు వచ్చి అందరికీ దర్శనభాగ్యం కలిగిస్తారు. పెద్ద కళ్లు కలిగిన జగన్నాథుడు దూరంగా ఉన్న భక్తులను కూడా చూస్తూ దీవెనలు అందిస్తారు. రథయాత్ర దారిలో 'జై జగన్నాథ్' అనే నినాదాలు మారు మోగుతాయి. జగన్నాథ, బలభద్ర, సుభద్ర విగ్రహాలు పెద్ద గుండ్రని కళ్లు, నవ్వుతున్న ముఖంతో కాళ్లు చేతులు లేకుండా చెక్కబడతాయి. జగన్నాథుని చెక్క విగ్రహాన్ని ప్రతి 12 నుండి 19 ఏళ్లకు ఒకసారి పవిత్ర నబకలేబర ఆచారంలో భర్తీ చేస్తారు. జగన్నాథుడికి ప్రతి రోజు ఉల్లి వెల్లుల్లి లేకుండా నేవేద్య ప్రసాదాన్ని మట్టి కుండల్లో తయారు చేసి నైవేద్యం పెట్టిన తర్వాత భక్తులకు ప్రసాదంగా అందిస్తారు. పూరీ జగన్నాధుని రథోత్సవంలో దేశ విదేశాల నుంచి లక్షల కొద్ది భక్తజనం పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అవుతారు. రథోత్సవ సమయంలో తప్పక వర్షం పడడం చూస్తుంటాం.

**27 జూన్ నుంచి 05 జూలై 2025 వరకు రథోత్సవం:**

జగన్నాథ రథయాత్ర వార్షిక వేడుక ప్రతి ఏట ఆషాడంలో అమావాస్య ద్వితీయ తిథి వేళ (రెండవ రోజున) 27 జూన్ 2025న ప్రారంభం అవుతుంది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర మూర్తులను అందంగా అలంకరించిన వేరు వేరు చెక్కలతో తయారు చేసిన రథాల్లో యాత్రగా 3 కిమీ లాగుతూ జగన్నాధుడి పుట్టిన ప్రదేశం గుడించా దేవి ఆలయానికి తీసుకు వస్తారు. పూరీలోకి రథయాత్రలో శ్రీ జగన్నాథుని రథం గరుడ దివజం (నందిఘోష), బలభద్రుని తాళ ధ్వజం, దేవి సుభద్ర రథం దేవదాలన (దర్ప దినం) రథం అనే మూడు రథాలు శ్రీ మందిరం శిఖరంలో సరిసమానంగా ఎదుగుతున్నట్లు కనుపిస్తాయి, కళ్లకు వీనుల విందులను వడ్డిస్తాయి. రథాల తయారీలో వడ్రంగులు, చేతి వృత్తి కళాకారులు, మరహణ భోజ సేవకులు అత్యంత భక్తి శ్రద్ధలతో మూడు రథాలను తయారు చేస్తారు. జగతికే నాథుడైన జగన్నాథుని రథం నేల నుంచి నింగి వరకు అందంగా మిరుమిట్లు గొలిపే విధంగా తయారు చేయబడతాయి. బలభద్రుడి రథం 16 చక్రాలతో ఉంటుంది. సుభద్ర రథం 14 చక్రాలతో తయారు చేయబడుతుంది. జగన్నాథుడి రథం 18 భారీ చక్రాలతో ఉంటుంది. కొత్తగా నిర్మించిన రథాలను చీపురుతో ఊడ్చి (తెరాస పహారా), జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలను వారి వారి రథాల్లో ఉంచిన తర్వాత రథోత్సవ యాత్ర ప్రారంభమవుతుంది. గుడించ ఆలయంలో తొమ్మిది రోజులు విశ్రాంతి తీసుకున్న తర్వాత జూలై 05, 2025న తన మేనత్త మౌసి మా ఆలయం గుండా పూరీ ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. ఈ రథాలను 50 మీటర్ల తాళ్లను కట్టి భక్తకోటి లాగడానికి ఉత్సాహ చూపుతారు.

**పూరీ క్షేత్రం చుట్టు వెలసిన పవిత్ర దర్శనీయ స్థలాలు:**

పూరీ జగన్నాధుని ఆలయానికి సమీపాన గోల్డెన్ బీచ్ ఉంటుంది. ఈ బీచ్లో సూర్యోదయ, అస్తమయాలు బంగారు వర్ణంతో ఆకర్షణీయంగా మెరిసి పోతుంటాయి. పూరీ ఆలయానికి సమీపాన చిలికా సరస్సు, కోణార్క్ సూర్య దేవాలయం, సుదర్శన్ క్రాఫ్ట్ మ్యూజియం, లోకనాథ ఆలయం, ఆర్ట్ విలేజ్ లాంటి పలు దర్శనీయ స్థలాలు ఉంటాయని భక్తులు తెలుసుకోవాలి. జగన్నాధుని రథాన్ని లాగిన లేదా తాకిన భక్తులు పొరపాటున చేసిన తప్పులను/పాపాలను తొలగిస్తాడనే నమ్మకంతో పాటు పుణ్యం దక్కుతుందని భక్తుల విశ్వాసం.జగన్నాథ రథోత్సవంలో ప్రధాన ఆధారాలుగా రథాలను చీపురుతో ఉడ్చడం (చెరా పహారా), రథాలు లాగడం, స్నాన పూర్ణిమ, రథ అలంకరణ, గుడించా ఆలయంలో ప్రార్థనలు, తిరుగు ప్రయాణం (బహుదా యాత్ర) లాంటివి వస్తాయి. జగన్నాధుడు తన లీలల ద్వారా మానవాళికి దివ్య సందేశం ఇస్తున్నాడు. పుట్టిన వారికి మరణం అనివార్యమని, సుఖదుఃఖాలు సహజమని, అనారోగ్యాలు తప్పవని, చికిత్సలు అవసరమని, మానవ జన్మ గొప్పదని, మంచి పనులు చేయాలని, సత్ప్రవర్తనను కలిగి ఉండాలని, చెండును విసర్జించాలని, మంచి వారితో స్నేహం చేయాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని లోకానికి జగత్తుకే నాథుడు చూటుతున్నారు. స్వామి చూపిన బాటలో మనందరం నడుస్తూ, మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# శుభాంషు శుక్లాకు ఆల్ ది బెస్ట్

**(ఆక్సియమ్ మిషన్-4లో ఐఎస్ఎస్ వెళుతున్న తొలి భారతీయుడు శుభాంషు శుక్లా గగనయానం సఫలం కావాలని కోరుతూ)**

ఆక్సియమ్-4 మిషన్ (లేదా యాక్స్-4) స్పేస్ ఎక్స్, నాసా, ఆక్సియమ్ స్పేస్లు సంయుక్తంగా నిర్వహించే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్, ఐఎస్ఎస్) చేరడానికి చేబడుతున్న యాత్ర 14 నుంచి 21 రోజుల ప్రణాళికతో ప్రారంభం అవుతున్నది. క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకలో నలుగురు నిష్ణాతులైన కమాండర్ పెగ్గీ విల్సన్, పైలెట్ శుభాంషు శుక్లా,మిషన్ స్పెషలిస్ట్-1 స్లావోజ్, మిషన్ స్పెషలిస్ట్-2 టీబోర్ కాపు అను సిబ్బందితో 25 జూన్ 2025న భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రయోగించబడుతున్నది. భారత దేశపు మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమానికి యూక్స్-4 ఒక మైలురాయిని సూచిస్తున్నది. ఇస్రో గగన్యాన్ చొరవతో అనుసంధానించబడిన ఈ మిషన్లో భారతీయ వ్యోమగామి శుభాంషు శుక్లా - ఐఎస్ఎస్కు వాణిజ్య మిషన్లో ప్రయాణించే తొలి వ్యక్తిగా రికార్డు నెలకొల్పనున్నారు.

**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఆక్సియమ్-4 మిషన్:**

ఇండియన్ ఏయిర్ పోర్స్లో గ్రూప్ కెప్టెన్గా విశేష సేవలు అందిస్తున్న శుభాంషుశుక్లా జూన్ 25, 2025న స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్లో ఆక్సియమ్-4 మిషన్లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. గత నాలుగు దశాబ్దాల్లో అంతరిక్ష యాత్ర చేయనున్న తొలి భారతీయుడిగా శుక్లా వెళ్లడం, మన అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిగా నిలువనుంది. 10 జూన్ 2025న ప్రారంభం కానున్న అంతరిక్ష యాత్ర వాతావరణ ప్రతికూలతలు,ఇతర కారణాల మూలంగా పలుమార్లు వాయిదాలు పడి చివరకు 25 జూన్ 2025న నింగిలోకి దూసుకెళ్లింది.ఆక్సియమ్-4 మిషన్లో వెళుతున్న వ్యోమగాములు నలుగురు రెండు కనీసం వారాల పాటు పలు ప్రరిశోధనలు చేయనున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో చేయనున్న ఆక్సియమ్-4 మిషన్ ప్రయోగంలో శుభాంషు ప్రయాణానికి భారత్ కూడా దాదాపు 60 మిలియన్ డాలర్ల ఖర్చు తేస్తున్నది.

**శుభాంషు శుక్లా ఎవరు ?**

10 అక్టోబర్ 1985న లక్నోలో జన్మించిన శుభాంషు శుక్లా అలీగంజ్లోని సిటీ మాంటెస్సొరీ పాఠశాలలో చదివిన అనంతరం కార్గిల్ యుద్ధం నుంచి ప్రేరణ పొంది నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరి కంప్యూటర్ సైన్స్లో పట్టా పొందారు. 2006లో ఇండియన్ ఏయిర్ఫోర్స్లో కమీషన్డ్ ఆఫీసర్గా చేరి 2000 గంటల గగనయాన అనుభవాన్ని పొందారు.సూ-30 ఎంకెఐ, మిగ్-29 జాగ్వార్, డోమియర్-228,హాక్ ఏయిర్ క్రాఫ్టలను నడిపిన అనుభవాన్ని పొందారు. ఐఐఎస్సి బెంగుళూరులో ఏరోస్పేస్ ఇంజనీరింగ్లో ఎం టెక్ పూర్తి చేసిన శుభాంషు 2019లో గగన్యాన్ మానవ సహిత వ్యోమనౌక మిషన్కు ఎంపికైనారు. ఇస్రో-బెంగుళూరు, గగారిన్ కాస్మోనాట్ ట్రేనింగ్ సెంటర్ - రష్యాల్లో శిక్షణ పొందిన శుభాంషు శుక్లా 2024లో ఆక్సియమ్-4 మిషన్లో పైలెట్గా ఎంపికైనారు. 41 ఏండ్ల క్రితం 1981లో అంతరిక్షంలో సూయజ్ స్పేస్క్రాఫ్ట్లో ఎనిమిది రోజులు ప్రయాణించిన రాకేష్ శర్మ తర్వాత అంతరిక్ష యాత్ర చేస్తున్న రెండవ వ్యోమగామిగా శుక్లా పేరు తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శుభాంషు మాట్లాడుతూ 1.4 బిలియన్ల భారతీయుల ప్రతినిధిగా అంతరిక్ష ప్రయాణం చేస్తున్నానని, నా యాత్ర కొద్ది మంది యువతకు ప్రేరణగా నిలిచినా లేదా ఒక్కరి జీవితాన్ని మార్చినా ఈ యాత్ర సఫలం అయినట్లే అని స్పష్టం చేయడం హర్షదాయకం, అనుసరణీయం, అభినందనీయం. ఇండియా, పోలాండ్, హంగేరీ దేశాలకు చెందిన ఒక్కొక్క వ్యోమగామి పాల్గొంటున్న ఆక్సియమ్-4 మిషన్ ద్వారా తక్కువ ఎత్తున ఉన్న భూకక్ష్యలో చేరనుంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సమాజం లో మార్పు , చైతన్యం కోసం ఏ బి జి పి

**రాష్ట్ర కార్యదర్శి బి.చంద్రశేఖర్**

సమాజంలో మార్పు, చైతన్యం కోసం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ నిరంతరం పనిచేస్తుందని ఏబి జి పి రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలిపారు. ఏ బి జి పి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహనా సదస్సులు నిర్వహించడం, సైబర్, క్రైమ్ ల పైన అవగాహనా పెంపొందించడానికి ఏ బి జి పి తగిన కార్యచరణలతో ముందు కొనసాగాలని తెలిపారు.రైతులకు విత్తనాలు, పేస్టిసైడ్స్ కొనుగోలు సమయంలో చూసుకోవాల్సిన అంశాలను తెలియపరచాలని సూచించారు.ఆన్లైన్ గేమింగ్ లపైన అవగాహనా సదస్సులు చేపట్టాలని , ప్రజలను చైతన్యం చేసే దిశగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సమావేశంలో చర్చించారు. అనంతరం జూన్ 8వ తేదీన జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశ వివరాలు రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్, జిల్లా బాద్యులు నలువాల రాజేందర్,సురభి శ్రీధర్,సత్యనారాయణ రావు, హరి ప్రసాద్,తిప్పర్తి శ్రీనివాస్, రాజశేఖర్,మాణితేజ, అశోక్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం :**జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించి 2024-25 లో 116 పనులను 11 కోట్ల 72 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరగగా, ఇప్పటివరకు 10 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 106 పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే అత్యధిక ప్రాధాన్యత కింద 4 కోట్ల రూపాయలతో 27 పనుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందని, చెక్ లిస్ట్ ప్రకారం సంబంధిత పనులకు సంబంధించిన నివేదికలను ఆయా శాఖలఅధికారులు అందజేయాలన్నారు. ఇతర ప్రాధాన్యతల కింద 65 కోట్ల రూపాయలతో 61 పనులకు ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. అత్యధిక ప్రాధాన్యత పనులకు అనుమతులు మంజూరు చేసిన తర్వాత ఇతర ప్రాధాన్యత



పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతి రూపాయి ఖర్చుని మానిటర్. చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కింద మంజూరైన పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంతకుముందు మంజూరైన పనులకు సంబంధించి మొదలుపెట్టని పనులను క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు తనిఖీ చేసి ఆ పనులు చేపట్టాలో లేదో అనేది ప్రతిపాదనలు చేయాలని, వారం రోజు ల్లోపు తనిఖీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో మైన్స్ఏజిఆదినారాయణ,డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ డివిఈఓ వెంకటరమణ నాయక్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రతి మహిళను లక్షాధికారిణిని చేయడమే లక్ష్యం



**ఆదోని :** ప్రతి మహిళను లక్షాధికారిని చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు తెలిపారు. బుధవారం ఆదోని పట్టణ నిర్మూలన సంస్థ మెప్మ ఆర్.పి లకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు ట్యాబులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ ఈ ట్యాబ్ లో ఇవ్వడం ద్వారా ఈ గ్రూపులో ఉన్న ప్రతి సభ్యులకి కూడా సరైనటువంటి సదుపాయాలు కల్పించడంలో మెరుగుపడుతుందని ఎమ్మెల్యే గారు తెలియజేశారు.ఆర్.పి లు డేటా ఎక్కించడానికి తొందరగా వీలు కావటం జరుగుతుందని ఈ విధంగా చేయడం కారణంగా అనేక మంది మహిళలకు బ్యాంక్ లోన్ తీసుకొని వ్యాపారాలు చేసుకొని కుటుంబాలు పోషించుకునే స్థాయికి వస్తున్నారని ఎమ్మెల్యే పార్థసారథి గారు తెలియజేశారు.అదేవిధంగా ఆర్పీలు మరింత ఉత్సాహంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అని కోరారు

## చిన్నారి దళిత బాలిక పై హత్యాచారం చేసిన నిందితున్ని ఉరితీయాలి నెరమెట్ల ఎల్లన్న డిమాండ్



**అనంతపురం:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకా ఓ మండలం లో మూడు సంవత్సరాల దళిత చిన్నారిపై కామం తో కళ్ళు మూసుకుపోయిన 25 సంవత్సరాల వయసు గల వ్యక్తి అత్యాచారం చేయడం అతి హీనమైన చర్య ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై మహిళల,పైన చిన్నారుల పైన. అగత్యాలు నిత్యము తీవ్రతరంగా ఉన్నాయి చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మద్యము గంజాయి మత్తులో యువత పెడదారి పడుతూ చిన్నారుల పైన అగత్యాలకు పాల్పడుతున్నారు.గంజాయిని వెంటనే ప్రభుత్వము నివారించాలని ప్రభుత్వము న్ని కోరడమైనది. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము.

## పేద విద్యార్థులకు నోట్పుస్తకాలు పంపిణీ చేసినజైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు రామప్ప నాయక్



**అనంతపురం :** కూడేరు మండల కేంద్రంలోని ఎంపీ యుపి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు రామప్ప నాయక్ గురువారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు నిరుపేద విద్యార్థుల కు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అనాథలకు వృద్ధులకు చీరలు బెడ్ షీట్లు విద్యార్థులకు నోటు పుస్తకాలు అనేకమైన సేవా కార్యక్రమాలు జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరపున నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు రామప్ప నాయక్ మరియు కళ్యాణ్ దుర్గం నియోజవర్గం ఇంచార్జ్ హెచ్ వెంకటేసులు తదితరులు పాల్గొన్నారు

## బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి : ఏపీ యుఎస్



**రాయచోటి :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజున రాయ చోటి లోని కొత్తపేట లోగల ఆ సంఘ కార్యాలయం నందు సమావేశం జరిగినది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మరియు గౌరవద్యక్షులు కే.పరశురామ్ మాట్లాడుతూ ఇటీవల బదిలీలు పొంది గత ఎనిమిది సంవత్సరాలుగా లాంగ్ స్టాండింగ్లో ఉండి వివిధ రకాలుగా బదిలీలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి వారి కొత్త స్థలాలలో చీర లాగున ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు జిల్లా సహాధ్యక్షులు గా. నాగేంద్ర బాబు రాష్ట్ర కార్యదర్శి టీ.మధుమతి మాట్లాడుతూ బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు జీతభత్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా పొజిషన్ ఐడీలు కూడా క్రియేట్ చేసి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హై స్కూల్ లలో పిజిటి ఉపాధ్యాయులను వెంటనే రిక్రూట్ చేసి ఇంటర్మీడియట్ బోధనను బలోపేతం చేయవలసిందిగా ఈ సందర్భంగా తెలిపారు అలాగే కొన్ని పాఠశాలలో ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక బోధన కొంటు పడుతున్నది కావున దీనిమీద వెంటనే చర్యలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరించ వలసిందిగా కోరారుఈ కార్యక్రమంలో ఆపస్ నాయకులు సదాశివుడు రెడ్డయ్యఅపర్ణ వెంకటయ్యపాల్గొన్నారు

## ఎమ్మెల్యే జీఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఐనోలు, రుద్రారం, రామేశ్వరంబండ గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు



**పటాన్ చెరు :** తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నూతన మున్సిపాలిటీలలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం, ఐనోలు, రామేశ్వరంబండ గ్రామాల ప్రజలు గురువారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... నూతన మున్సిపాలిటీల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు పరిపాలన వికేంద్రీకరణ సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు అవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రారం పీఏసీఎస్ చైర్మన్ పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు అంతిరెడ్డిగారి అంతిరెడ్డి, శంకర్ రెడ్డి, మన్నె రాజు, రాజిరెడ్డి, బండి శంకర్, శంకర్ గౌడ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియమాకాలు లో రోస్టర్ పాటించండిజిల్లా ఎస్సీ ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్

**అనంతపురం :** అనంతపురం జిల్లాలో గత సంవత్సరం అంగన్వాడీ పోస్టులకు ఖాళీలు భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అనంతపురం రూరల్ ప్రాజెక్టు కింద ఆత్మకూరు మండలం కుర్లపల్లి గ్రామంలో అంగన్వాడి ఆయా పోస్ట్ కు రోస్టర్ 52 పాయింట్ ఎస్సీ మహిళకు కేటాయించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన హెచ్ తేజ వైఫ్ ఆఫ్ శివయ్య. అనే మహిళ ఆ పోస్టుకు అప్లై చేయడం జరిగింది అన్ని అర్హతలు ఉన్నా గత సంవత్సరం నవంబర్లో ఇంటర్వ్యూలు జరిగినాయి. అన్ని అర్హతలు ఉన్న తేజ అనే అమ్మాయికి పోస్టింగ్ ఇవ్వకుండా ఎనిమిది నెలల కాలం అధికారులు ధ్రువీకరణ పత్రాలు పరిశీలన పేరుతో కాలయాపన చేయడం ఆఫీసుల చుట్టూ తిప్పుకోవడం మానసిక వేదనకు గురి చేయడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దృష్టికి సమస్యను బాధ్యత మహిళ తీసుకురావడంతో కమిటీ సభ్యులు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి విషయం తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయడం జరిగింది. రోస్టర్ పాయింట్ ప్రకారం ఎస్సీ మహిళకు కలెక్టర్ అన్ని ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి వెంటనే తేజా అనే మహిళకు కుర్లపల్లి గ్రామం అంగన్వాడి సెంటర్ ఇందు ఆయా పోస్టుకు అర్హురాలని ఈరోజు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కలెక్టర్ ఉత్తరవులు మేరకు పిడి ఐసిడిఎస్. అనంతపురం రూరల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ నియామక పత్రాన్ని బాదిత దళిత మహిళకు అందజేయడం జరిగింది. యొక్క నియామక పత్రాని ఇవ్వడానికి కృషిచేసిన విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులకు నెరమెట్ల ఎల్లన్న. అదేవిధంగా ఎంఎస్ఎఫ్ నాగేష్. ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుకు జిల్లా ఉపాధ్యక్షులు బళ్లారి ఏరి స్వామి కి బాధిత మహిళ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు



తెలియజేశారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సమస్యను తీసుకుపోయిన వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టినందుకు కమిటీ తరఫున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు. ఈశ్వరయ్య. శివయ్య. రామాంజి. అరవింద్ సోమనాథ్. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటిని కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలి ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా సాకే హరి ఏకగ్రీవం

**అనంతపురం :** ఎద ప్రజల కల్పతరువు ఆర్డీటిను కాపాడుకోవడమే మన లక్ష్యం కావాలని ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి అన్నారు. గురువారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆర్డీటి పర్యవేక్షణ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కుల,ప్రజా సంఘాలు దివ్యాం గులు కలిసి ఆర్డీటి జిల్లా నుండి తరలిపోతే ఎంతో లోటన్న అంశంపై చర్చించారు. ఇప్పటికే నాలుగు లక్షల 71,200 మంది ప్రత్యక్షంగా లబ్ధి పొందారని లక్ష దాకా గృహాలు నిర్మించుకోగా వ్యవసాయ,ఉపాధి,క్రీడా రంగాలలో ఆర్డీటి చేసిన సేవలు అమోఘమన్నారు. నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందు తున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్థాపించిన ఆర్డీటికి కేంద్రంలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాధాకర మన్నారు. ప్రభుత్వ పరిపాలనకు ప్రత్యామ్నాయంగా విద్య,వైద్య రంగాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పేదలకు సాయం చేసిందన్నారు. ఘన చరిత్ర కలిగిన ఆర్డీటిని కాపాడుకోవడానికి కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ సందర్భగా ఆర్డీటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా



ఏకగ్రీవంగా సాకే హరి ఎన్నికయ్యారు నూతన కన్వీనర్. సాకేహరిమాట్లాడుతూ. అనంతపురం ఉమ్మడి జిల్లాల పేద ప్రజలు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ఎప్పుడు రుణ పడి ఉంటారన్నారు. కానరాని దేశాల్లో జన్మించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపూర్జిల్లాఅభివృద్ధి,చైతన్యం,మార్పు కోసం చివరివరకు తపించారని ఆయన ఆశయాలు నెరవేర్చడంలో భాగస్వాములౌ దామన్నారు. తక్షణం ఆర్డీటికి కేంద్రం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం పోరాటాలు చేయాలన్నారు. అందులో భాగంగా మొదటి దశగా ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు ఎంపీలకు సేవ్ ఆర్డీటి వినతి పత్రాలు అందజేయడానికి ఐక్యం కావాలన్నారు. తర్వాత పలు విధాల రూపాలలో ఆర్డీటి ఎఫ్ సి ఆర్ ఎ జరిగేంతవరకు కలిసికట్టు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు పాల్తూరు ఆనందరాజు,చామలూరు రాజగోపాల్,ఓబులేసు,సుగమంచి శ్రీనివాసులు,చాబాల జగదీష్,మందల రమేష్,బుడగ జంగం అంజి,టి పి రామన్న,మారెన్న, వసంతకుమార్,రాజేష్, రామాంజ నేయులు,మిద్దెఓబులేష్,దండు వారిపల్లిరాజు, రామకృష్ణ, రాకెట్లసూర్యానారాయణ,నరేంద్ర,లాలెప్ప,అదాం,లక్ష్మయ్య పలువురు నాయకులుపాల్గొన్నారు.

## తాడిపత్రి లో ఘనంగా సహజానంద సరస్వతి 75 వ వర్ధంతి

**తాడిపత్రి :** అఖిలభారత కీసాన్ సభ ఏ.ఐ.కే.ఎస్.స్థాపించినస్వామి సహజానంద సరస్వతి 75వ వర్ధంతితాడిపత్రిఎపిరైతుసంఘమునీయోజకవర్గసమితిఅద్వర్యములోఘనమైననివాళులుఅర్పించడముజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగాజిల్లారైతుసంఘముఅద్యక్షులు,డి.చిన్నప్పయాదవ్,వ్యవసాయకార్మికసంఘముజిల్లాఅద్యక్షులు,టి.రంగయ్య,జిల్లారైతుసంఘముఉఫాద్యక్షులువెంకటరాముడుయాదవ్,తాడిపత్రి సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజివి యాదవ్.హాజరై యారు కావడము జరిగిందిఈ సంధర్బంగా ఎపి రైతుసంఘము జిల్లా అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్రసమరయోదులు,క్విట్ ఇండియా ఉద్యమములో కీలకపాత్ర వహించి నాడు జాతీయవాది, మరియు రైతు ఉద్యమ నాయకుడు,అల్ ఇండియా కిసాన్. సభమెదలుకుని .రైతాంగ పోరాటాలకు వన్నెతెచ్చిన.స్వామి సహజానంద సరస్వతి బీహార్లో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించారు భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించారని స్వామి సహజానంద సరస్వతి 1889 లో తూర్పు వాయవ్య ప్రావిన్సులలో జన్మించారు. ఆయన బీహార్లో రైతు ఉద్యమాన్ని ప్రారంభించారు. అతను భూమిహార్ బ్రాహ్మణ సమాజంలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రయత్నించారు మరియు రైతులకు న్యాయం కోసం పోరాడారు 1936 లో అఖిల భారత కిసాన్సభనుస్థాపించడంలో కూడాఆయనముఖ్యమైనపాత్ర పోషించారుసహజానంద సరస్వతి రైతుల హక్కుల కోసం చేసిన పోరాటం కారణంగా ఆయనను రైతుభాంధవుడు అని కూడా పిలుస్తారు 1889 జన్మించిన ఆయన 1950 లో మరణించారు. స్వామి సహజానంద సరస్వతి జాతీయవాదిగ రైతు ఉద్యమ నాయకుడని బీహార్ రైతు ఉద్యమానికి నాయకత్వం, భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించడం, అఖిల భారత కిసాన్ సభమెదటీ జాతీయ అద్యక్షులు అయన అనేక రైతు సంస్కరణలు తీసుకోచ్చిన ఘనత అయనది అయన సాధారణజీవితముతోదేశమంతికలియతిరిగిమిలిటెంట్.రైతుపోరా



టాలనునిర్మించిన ఎకైక వ్యక్తిఅని ఆయన అశయాలను కోనసాగిద్దామని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమములో తాడిపత్రి నీయోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఓబిరెడ్డి,సీపీఐ తాడిపత్రి పట్టణసహయకార్యదర్శులుశ్రీరాములు,ఎఐటియుసినాయకులు,రమణ, తాడిపత్రి రైతు సంఘము మండల కార్యదర్శి రామాంజినేయులు,మరియునాయక్ అబ్రహమ్,రామక్రిష్ణ,రత్నమయ్య, సూర్యనారాయణ,శివారెడ్డిచంద్రశేఖర్ బాపిరెడ్డి, గోడ్డలి రాయుడుమారుతిప్రసాద్ తదితరులు పాల్గొనడమైనది.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

**కర్నూలు జిల్లా :** యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ అధ్యక్షతన రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 151 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవ స్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షు రాలు నంది విజయలక్ష్మి ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ దళిత బహుజనులకు ప్రజాస్వామిక తాత్విక పునాది మీద సామాజిక న్యాయం ఏర్పరచి ప్రజల రాజుగా నిలిచిపోయిన మహనీయులు సాహు మహారాజ్ అని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక కమిటీ సభ్యులు ఇలాంటి మహనీయుల ఆలోచన విధానంలో ముందుకు వెళ్లాలని ఆమె



పిలుపునిచ్చారు. అలాగే మహిళా ఐక్య వేదిక సభ్యులు నడుచు కోవలసిన పద్ధతులపై మహిళా ఐక్య వేదిక విధి విధానాలను వివరించి మహిళా ఐక్య వేదికను నిజాయితీతో నిబద్ధతతో ముందుకు తీసుకెళ్లాలని ఆమె కార్యవర్గాన్ని కోరారు. కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, మహిళా ఐక్య వేదిక బలోపేతానికి సభ్యులు శ్రమించాలని మండల జిల్లాల కమిటీకి తెలియజేశారు. అలాగే మహిళలు తమ ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని, మరోవైపు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కటికె భాను,సుంకమ్మ, ఆకుతోట పద్మావతి,ఉసేన్ బీ,ఎలీశమ్మ ,ఈరమ్మ, దస్తగిరమ్మ,కొమ్ము పెద్దక్క, షేకున్ బీ, మరియమ్మ, లక్ష్మీ, రేవతి, రంగమ్మ , ఖాసిమ్ బీ, ఖాజాబీ,కళావతి,వెంకటలక్ష్మీ,వరాలు,తదితరులు పాల్గొన్నారు

## చీకటి ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు దీనిని ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా పాటిద్దాం! టవర్ క్లాక్ దగ్గర నిరసన ప్రజలకు కరపత్రాలు పంపిణీ

**అనంతపురం :** అనంతపురం నగరంలో ఐ ఎఫ్ టి యూ మాదిగ హక్కుల పోరాట సమితి, పిడి ఎస్ యూ కే ఎన్ పిఎస్ బహుజన యువజన వేదిక, సామాజిక న్యాయ వేదిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా అలహాబాద్ హైకోర్టు తన పార్లమెంట్ సభ్యత్వం రిగ్గింగ్ ద్వారా గెలిచిందని రద్దు పరచడంతో తన అధికారం కోల్పోతుందని అసాధారణ పద్ధతిలో జూన్ 26 1975 సంవ త్సరంనా ఎమర్జెన్సీని ప్రకటించి తన నియంతృత్వ పాసిస్ట్ ధోరణి తో అక్రమంగా 170 మందిని పార్లమెంట్ రాజ్యసభ సభ్యులను దాదాపుగా రెండు లక్షల మందిని ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమ కేసులు బనాయించి జైలలో బంధించడం కమ్యూనిస్టు విప్లవకారులను అనేకమందిని బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేయడం పత్రికా స్వేచ్ఛ సభ స్వేచ్ఛ భావ ప్రకటన స్వేచ్ఛను హరించి ప్రజల హక్కులను తీవ్రంగా అణిచివేయడం జరిగినది. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని తన ఫాసిస్ట్ నియంతృత్వ ధోరణితో ఖూనీ చేయడం జరిగినది. ఈ చీకటి ఎమర్జెన్సీకి ఈరోజుకు 50 సంవత్సరాలు అవుతున్నది అందుకు ఆ చీకటి దినాన్ని వ్యతిరేకిస్తూ టవర్ క్లాక్ దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అప్పటి ఇందిరాగాంధీ ప్రస్తుత మోడీ ప్రభుత్వ పాసిస్ట్ నియంతృత్వపరిపాలన గురించి మాట్లాడడం జరిగినది అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం పోలీసులు మిలటరీ ద్వారా ప్రజల హక్కులను స్వేచ్ఛను హరిస్తే ప్రస్తుత మోడీ ప్రభుత్వం సిబిఐ ఈడి ఎన్ ఐ



ఎన్నికల కమిషన్ న్యాయవ్యవస్థను, రక్షణ శాఖను దుర్వినియోగం చేస్తూ తమ పార్టీ అవసరాలకు ప్రతిపక్ష పార్టీలను అణిచి వేయడానికి ఉపయోగించడం జరుగుతున్నది. ప్రస్తుతం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ ని కొనసాగిస్తూ దండకారణ్యం ప్రాంతంలో ఆదివాసులను మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో అణిచి వేస్తూ వారిని ఊచకోత కోయడం జరుగుతున్నది. ఈవిధం గా ప్రజాస్వామ్యానికి మోడీ ప్రభుత్వం తీవ్ర విఘాతం కలిగిం చడం జరుగుతున్నది దేశంలో మెజార్టీ వర్గాన్ని మతం పేరుతో తమకు అనుకూలంగా తిప్పుకొని వారితో మూక దాడులను హత్యలను చేయిస్తూ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలు తీవ్ర అభద్రతాభావంతో జీవించడం జరుగుతున్నది జమ్మూ కాశ్మీర్లో జరిగిన పహల్గం ఘటన అయోధ్య రామ జన్మభూమి గోద్రా సంఘటన మణిపూర్ మారణ హోమం ఎన్ఆర్ సి తదితర వాటిలో జరిగిన హింసాత్మక సంఘటనలలో వేల మంది ప్రజలుతమ ప్రాణాలను ఆస్తులను కోల్పోవడం జరిగినది ప్రస్తు తం అప్పటి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ మించి దేశంలో మోడీషా తన ఫాసిస్ట్ నియంతృత్వ ధోరణితో అణిచివేస్తూ ఫెడరల్ స్ఫూర్తి ని, లౌకికవాదాన్ని



దెబ్బతీస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడం జరుగుతున్నది ఈ అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా దేశంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిరస నలను చేపట్టడం జరుగుతున్నది. అయినామోడీషాతనపాసిస్ట్ నియంతృత్వ మతోన్మాద చర్యలు,అప్రకటితోఎమర్జెన్సీని కొనసాగించడం జరుగుతున్నదివీటికి వ్యతిరేకంగా నిరంతరం ప్రజలు ఆందోళన కార్యక్రమాలు ప్రచారాలను చేయడం ద్వారానే వాటిని అడ్డుకోగలుగుతామని తెలపడం జరిగినది తర్వాత కరప త్రాలను టవర్ క్లాక్ సర్కిల్లో ప్రజలకు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు)నగర అధ్యక్షులు దావీద్, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి పసులూరు ఓబులేసు పి డి ఎస్ యూనగర కార్యదర్శి శంకర్ కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు నల్లప్ప ఓబులయ్య బహుజన యువజన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్లహరి సామాజిక న్యాయవేదిక జిల్లా కార్య దర్శి కుల్లాయప్ప ఐ ఎఫ్ టి యూ నగర ఉపాధ్యక్షులు నాగరాజు కమిటీ సభ్యులు కుమార్ నరసప్ప నాగభూషణం పాల్గొన్నారు.

# ఆదివాసుల చట్టాల అమలు కోసం హక్కుల సాధన కోసం పోరాడండి

**అల్లూరు జిల్లా : :** నాన్ ఏజెన్సీగా పిలవబడుతున్న ఆదివాసి గ్రామాలు అన్నిటిని కూడా ఏజెన్సీగా ప్రకటించాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ 274/16. ఆదివాసి సంక్షేమ పరిషత్274//16. ఆధ్వర్యంలో విమరక ఫకీర్ అధ్యక్షతన పార్వతీపురంలోనే ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనం నందు మన్యం జిల్లాలో విశ్రాంతి స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదివాసి సంక్షేమ పరిస్థితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడు తూ భారత రాజ్యాంగం ఆదివాసి హక్కుల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఏర్పరచిందని కానీ దేవుడు వరమిచ్చినా పూజారి కరు ణించినట్టు ఆదివాసి రాజ్యాంగ చట్టాలు అమలు కాక హక్కులు ఆదివాసులకు అందనే ద్రాక్ష గా మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం పరిచారు స్వాతంత్ర్య అనంతరం భారత రాజ్యాంగం ద్వారా రాష్ట్రపతి గెజిటెడ్ ఐదవ షెడ్యూల్ భూభాగంలో ప్రత్యేక హక్కులు కల్పించబడింది ఉన్నాయి. అయితే మన్యం జిల్లాలోని అనేక ఆదివాసి గ్రామాలు అధికారులు నిర్లక్ష్యం వల్లనే గిరిజన యాత్ర ఓటు బ్యాంకు కోసం రాజకీయ నాయకుల వారి స్వత ప్రయోజనాల కోసం చాలా ఏజెన్సీ గ్రామాలను నాన్ ఏజెన్సీగా చూపిస్తూ ఆ గ్రామాల్లో గల ఆదివాసులు రాజ్యాంగం చట్టం అమలు కాకుండా రాజ్యాంగం హక్కులు దక్కకుండా శతాబ్దాలు పాటు కుట్ర చేస్తున్నారని తక్షణమే ఆదివాసి గ్రామాలన్ని షెడ్యూల్ గ్రామాలుగా పరిణమించి ఏజెన్సీ గ్రామాల వర్తించే అన్ని చట్టాలు హక్కులు ఆయా గ్రామాలను కల్పించాలని విద్యా ఉద్యోగ ఉపాధి ఫలాలు అన్ని కూడా స్థానిక ఆదివాసులకే దక్కాలని సంస్కృతి గిరిజన అభివృద్ధి సంస్థలు ఐటీడీఏ కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే గౌరవ సుప్రీంకోర్టు మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు మేరకు ప్రభుత్వం భూములు ఆర్ అండ్ బి స్థలాలలో. కమ్యూనిటీ స్థలాల్లో. స్మశాన వాటికలో చెరువులు నీటి కాలువలలోని అక్రమిత స్థలాల ను అంతేకాక ముఖ్యంగా నాన్ ట్రైబుల్ నిషేధిత ప్రాంతాలైన ఏజెన్సీలోని అక్రమ కట్టడాలను తొలగించి ఆయ భూములను ప్రభుత్వ అధికారులు స్వాధీనపరచుకోవాలని ఇచ్చిన ఉత్తర్వాలను



జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారు మరియు ఇతర రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు అమలపరిచి అక్రమాలను తొలగించాల్సిన అవసరం ఉంది కానీ ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో నాన్ ట్రైబుల్ అక్రమ కట్రాలను కూల్చివేత కొనసాగుతుంది. కానీ మన్యం జిల్లాల్లో ఇప్పటి వరకు అక్రమ నాలా తొలగింపు అక్రమ కట్టడాలను కూల్చివేత జరగలేదు ముఖ్యంగా 1/70. చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో కచ్చితంగా నా ట్రైబల్ అక్రమ కట్టడాలను స్థిర నివాసాలు మరియు వ్యాపార సముదాయాలు తప్పనిసరిగా తొలగించాలని జాతీ ఎస్టీ కమిషనర్ గౌరవ న్యాయ స్థానం ఉత్తర్వులు ఇచ్చి ఉన్నాయి. కానీ ఇవేవీ పట్టనట్లు మన్యం జిల్లాలోని పంచాయతీ రెవెన్యూ అధికారులు వ్యవహరిం చడం సరికాదు. ఇప్పటికైనా న్యాయస్థానం ఉత్తర్వులు మేరకు అక్రమ కట్టడాలను తొలగించకపోతే సంఘం ఆధ్వర్యంలో తీవ్రస్థాయి ఉద్యమిస్తామని అర్చించారు. అలాగే సమావేశానికి హాజరైన సంఘ కార్యకర్తలు మరియు ఆదివాసి ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీలంతా ఐక్యమై రాజకీయ పార్టీలు అతీతంగా ఒకటే తాటిపై వచ్చి హక్కులు సాధనం కోసం చట్టాల అమలు కోసం పోరాడవలసి అవసరం ఉందని. లేకుంటే రాజ్యాంగం చట్టాలు అమలు కాక రాజ్యాంగం హక్కులు ఆది వాసులు దక్క వని. మూలన భవిష్యత్తు ఆదివాసి తారలకు ఆది వాసి ప్రాంతాలలో నిలువ నీడ లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికే ఆదివాసి ప్రాంతాల్లోకి మైదాన ప్రాంత గిరిజన యాతల వలస వచ్చి ప్రభుత్వం. ఆక్రమించుకొని అక్రమంగా కట్టడాలు



కట్టి వ్యాపారం చేస్తూ ఆదివాసులను చట్టాలకు తూట్లు పడుతు న్నారు అలాగే గిరిజన యాత్రల వలస లా వలన ఆదివాసి సంస్కృతి విచ్ఛిన్నమైనదని అంతేకాక ఆదివాసి ఓటు బ్యాంకు కంటే నాన్ ట్రైబల్ ఓటు బ్యాంకు క్రమంగా పెరుగుతూ వస్తుందని. దీని మూలాన రాజకీయ పార్టీలు గిరిజన యాత్రలకు అనుకూలంగా ఉంటూ ఆదివాసులు చట్టాలను కాలగా రాస్తున్నా రని విమర్శించారు ఎస్టీ రిజర్వేషన్లు ఎమ్మెల్యేగా గెలుపొంది గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరిస్తూ గుమ్మడి సంధ్యారాణి తన రాజకీయ స్వలాభవం చూసుకుంటున్నా రే గాని ఆదివాసుల చట్టాలు అమలు కొరకు ఏమాత్రం కృషి చేయక పోవడం ఆదివాసులు దురదృష్టకరమని విమర్శించారు. ఆదివాసి హక్కుల చట్టం అమలు కోసం అసెంబ్లీలో మాట్లాడని ప్రజాప్రతి నిధులు ఆదివాసులు పాలిట శాపంగా మారాలని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసుల అభివృద్ధి సుస్థిరం అవుతుందని కానీ ఆదివాసి ప్రజా ప్రతినిధులు గిరిజన యాత్రలో కొమ్ము కాస్తు ఆదివాసులకు ద్రోహం చేస్తున్నారని ఎదవ చేశారు.ఈ సందర్భం గా ఆదివాసి సంక్షేమ పరిస్థితి ఉద్యమ కార్యాచరణలలో భాగంగా కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తీగల బాబురావు జిల్లా అధ్యక్షులు సూర్య నారాయణ. జిల్లా ప్రధాన కార్యదర్శి కోరడ తిరుమల బాబ్జి. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మరియు ఐటీడీఎస్ సీతంపేట ఇన్చార్జి గోరాడ అప్పన్న. రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పీతా ప్రసాద్ బిడ్డిక గణేష్.తాండంగి రాజు.ఊర్మిళ. సుజాత.బిడ్డి క చిరంజీవి. బిడ్డిక సూర్యం.ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రధానకార్యదర్శి.కుంజ శ్రీను.విమరక్కఫకీర్. పార్వతిపురం.

# గణితంలో డాక్టర్ రామాంజనకు పీహెచ్ డీ

**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని రామాంజన కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. సాగే ఉపరితలాలపై పోరస్ మాధ్యమం ద్వారా కాసన్ ద్రవ ప్రవాహాలపై అయస్కాంత క్షేత్ర ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తు న్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అరుణ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రామాంజన పరిశోధన సజాతీయ పోరస్ మీడియాలో పొందుపరిచిన స్ట్రెచింగ్ షీట్లపై కాసన్ ఫ్లూయిడ్ ప్రవాహాల ప్రవర్తనపై దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ అధ్యయనం సోరెట్, డుఫోర్ ప్రభావాలు, ఉష్ణ వికిరణం, ఉష్ణ వనరులు, సింకులు, రసాయన ప్రతిచర్యలతో సహా వివిధ డైమెన్షన్ లెస్



పారామితులను నిశితంగా విశ్లేషించిందన్నారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి సారూప్య పరివర్తనలు, రంజ్-కుట్టా నాల్గవ-ఆర్డర్ పద్ధతిని ఉపయోగించి,ఆమె పని వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైళ్లపై భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన ఫలితాలను అందించినట్టు వివరించారు. డాక్టర్ రామాంజన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధిం చడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొ న్నారు.డాక్టర్ రామాంజన సాధించిన విజయం ఎంతో గర్వంగా ఉందని, విద్యా, పరిశోధన ప్రయత్నాలలో ఆమె నిరంతర విజయం సాధించాలని వారు అభిలషించినట్టు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.. ఆధునిక వసతులు

**- పరిశ్రమల సహకారంతో పాఠశాలలకు నూతన భవనాలు**
**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- ముత్తంగి డిఎన్ కాలనీలో రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన ఎంపిపిఎస్ పాఠశాల భవనం ప్రారంభం**

**పటాన్ చెరు :**విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆధుని కరించడంతోపాటు, నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో చేపడుతున్న మార్పుల మూలంగా ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.నేటి తరం తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నెలకొని ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితులు కల్పించామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి దత్తాత్రేయ నగర్ కాలనీలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల లో అధిక శాతం నిరుపేద మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వారందరికీ కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాల



భవనాలను నిర్మించడంతోపాటు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరులో కేజీ నుండి పీజీ వరకు అన్ని వసతు లతో ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యా యులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చిత్తశు ద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేటు పాఠశాలలకు దీటు గా ఫలితాలు రాబట్టాలని కోరారు. నియోజకవర్గంలో నూతన పాఠశాలల భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అంది స్తున్న గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజ మాన్యానికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలి పారు.ఈ కార్యక్రమ ంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్లు పాండు, బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, డీఈ సత్య నారాయణ,ఏఈ మౌనిక, నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అంజాద్,ఆబేద్,పరిశ్రమ ప్రతినిధులు సుజాత, చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు భూమి కేటాయింపులు చేయండి

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్ చెరు :**పటాన్ చెరు నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. స్కూల్ ఏర్పాటు కోసం పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్



69లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తోపాటు పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత భవనం కోసం ఇదే సర్వే నంబర్ లో భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం తాత్కాలిక ప్రాతిపదికన పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాత్రి పూట ఈ నీళ్లను తాగితే ఎన్నో లాభాలు.. అనేక రోగాలకు చెక్ పెట్టవచ్చు..!



పసుపును నిత్యం మనం అనేక వంటకాల్లో వాడుతుంటాం. పసుపు వల్ల వంటకాలకు చక్కని రుచి, రంగు వస్తాయి. ఆయుర్వేదం లోనూ పసుపుకు ఎంతగానో ప్రాధాన్యతను ఇచ్చారు. దీంతో అనేక ఔషధాలను కూడా తయారు చేస్తారు. పసుపు ఔషధాలకు గని అని కూడా చెబుతుంటారు.మనకు కలిగే ఎన్నో వ్యాధులను నయం చేసే శక్తి పసుపుకు ఉంటుంది. అయితే పసుపును తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయని అందరికీ తెలుసు, కాన్నీ దీన్ని ఎలా తీసుకోవాలో చాలా మందికి తెలియదు. రాత్రి పూట పసుపును పాలలో కలిపి తీసుకోవచ్చు. అయితే పాలు తాగలేం అనుకునేవారు గోరు వెచ్చని నీటిలోనూ పసుపును కలిపి తాగవచ్చు. పసుపును ఇలా తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అనేక రోగాలను ఇది తగ్గిస్తుందని వారు అంటున్నారు.నిద్ర పట్టేందుకు.. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండడంతోపాటు యాంటీ ఆక్సిడెంట్గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల రాత్రపూట నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పసుపు నీళ్లను తాగితే మన శరీరంలో సెరొటోనిన్,డోపమైన్ అనే న్యూరో ట్రాన్స్మిటర్లు ఉత్పత్తి అవుతాయి.ఇవి మూడ్ను మారు స్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కర్క్యుమిన్ వల్ల మెలటోనిన్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయని తేలింది. ఇది నిద్రను నియంత్రించే హార్మోన్. కనుక రాత్రి పూట పసుపు టీని సేవిస్తుంటే మైండ్, శరీరం రిలాక్స్ అవుతాయి. ఒత్తిడి, ఆందోళ న తగ్గుతాయి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారు కుంటారు. నిద్రలేమి ఉన్నవారికి పసుపు టీని దివ్యౌషధంగా చెప్పవచ్చు.నొప్పులకు.. పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లమేటరీ పదార్థంగా పనిచేస్తుంది. ఇది తీవ్రమైన వాపులు,నొప్పులను సైతం తగ్గిస్తుంది. రాత్రి పూట చాలా మందికి నొప్పులు ఉంటా యి. కొంద రిలో వాపులు కూడా కనిపిస్తాయి.ముఖ్యంగా కీళ్లు, మోకాళ్ల నొప్పులు విపరీతంగా ఉంటాయి. అలాంటి వారికి రాత్రి పూట నిద్ర కూడా సరిగ్గా ఉండదు. కనుక వారు పసుపు టీని సేవి స్తుండాలి. దీంతో నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పసుపు టీని సేవిస్తుంటే పైత్య రసం ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వు సులభంగా జీర్ణం అవుతుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు జీర్ణాశయ పొర వాపులకు గురి కావడాన్ని తగ్గిస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పూట నిద్రకు ముందు పసుపు టీని సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆ వ్యవస్థను అది మెరుగు పరుస్తుంది.రోగ నిరోధక శక్తికి..పసుపులో ఉండే కర్క్యుమిన్ శక్తివం తమైన యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది.ఇది యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది.అందువల్ల రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారు స్తుంది.దీంతో శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందిరాత్రి పూట పసుపు టీని సేవి స్తుంటే శరీరం తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. పాతకణాల స్థానం లో కొత్త కణాలు వస్తాయి. దీంతో రోగాల నుంచి విముక్తి లభిస్తుంది.లివర్ ఆరోగ్యానికి కూడా పసుపు ఎంతగానో మేలు చేస్తుంది.పసుపు టీని రోజూ రాత్రి పూట సేవిస్తుంటే లివర్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి లివర్ శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయ ట పడవచ్చు.ఇలా రాత్రి పూట పసుపు టీని తాగుతుండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే కలిగే లాభాలు ఇవే.. ఇవి తెలిస్తే మీరు కూడా ఇలాగే చేస్తారు..!



మనం ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేయడం, వేళకు భోజనం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ఎంత అవసరమో.. శరీరం బాహ్యంగా శుభ్రంగా ఉండాలన్నా కూడా మనం రోజూ స్నానం చేయడం అంతే అవసరం. కానీ కొందరు వాతావరణం చల్లగా ఉంటే స్నానం చేసేందుకు బద్ధకిస్తుంటారు. రెండు లేదా మూడు రోజులకు ఒకసారి స్నానం చేస్తుంటారు. కానీ ఇలా చేయకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణం చల్లగా ఉంటే వేడి నీటితో స్నానం చేయాలని, దీంతో అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. కొందరు నీళ్లను బాగా మరిగించి వేడిగా ఉన్నప్పుడు వాటితో స్నానం చేస్తారు. కొందరు గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తారు. అయితే నీళ్లు మరీ వేడిగా ఉండకూడదు. లేదంటే చర్మంపై నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తుంది. ఇక గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.ఒత్తిడి, ఆందోళన మాయం..రోజంతా పనిచేసే వారు, శారీరక శ్రమ చేసేవారు రోజుకు 2 సార్లు స్నానం చేయాలి. ముఖ్యంగా రాత్రి పూట గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. దీంతో శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. వీటిని ఫీల్ గుడ్ హార్మోన్లని అంటారు. ఇవి నాడీ మండల వ్యవస్థను ఉత్తేజం చేస్తాయి. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా మారుతారు. తిరిగి చురుగ్గా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. మైండ్ యాక్టివ్గా మారుతుంది. బద్ధకం పోతుంది. ఆందోళన, కంగారు, ఒత్తిడి, కోపం వంటి సమస్యలు ఉన్నవారు గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే ఈ సమస్యలన్నింటి నుంచి ఒకేసారి బయట పడవచ్చు.నొప్పుల నుంచి ఉపశమనం..గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల కండరాల నొప్పులు, దృఢత్వం తగ్గిపోతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గోరు వెచ్చని నీరు మన చర్మంపై పడగానే రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాలకు రక్త సరఫరా సరిగ్గా జరుగుతుంది. దీంతో దృఢంగా ఉండే కణజాలం ప్రశాంతంగా మారుతుంది. సాగినట్లు అవుతుంది. దీని వల్ల కండరాల నొప్పులు తగ్గిపోతాయి. పట్టుకుపోయిన కండరాలు తిరిగి వదులు అయి నొప్పి తగ్గుతుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. వ్యాయామం చేసేవారు లేదా శారీరక శ్రమ చేసేవారు, ఆర్థరైటిస్ వంటి నొప్పులు ఉన్నవారు గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. నొప్పులన్నీ తగ్గిపోతాయి.నిద్రలేమికి ఔషధం..గోరు వెచ్చని నీటితో రాత్రి పూట స్నానం చేయడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచేసరికి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్గా ఉంటారు. బద్ధకం పోతుంది. గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేస్తే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. శరీరంలో ఎక్కడైనా బ్లడ్ క్లాట్స్ వంటివి ఉంటే కరిగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది.

బీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, ఆస్తమా వంటి శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఆయా సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. ఇలా గోరు వెచ్చని నీటితో స్నానం మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



**వరంగల్ జిల్లా: ఆత్మకూర్. 26.** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి మంజూరి పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అలాగే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని, 450రూ టన్ను కంకర అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్, ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.

## "మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యం ముద్దు"... సాలూరు లో భారీ ర్యాలీ



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, జూన్ 26,** సాలూరు పురపాలక సంఘం అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భం గా గురువారం అనగా జూన్ 26న పురపాలక సంఘ ప్రధాన రహదారిలో శ్రీ వెంకటేశ్వర డీలక్స్ సెంటర్ దగ్గర నుంచి తహసీల్దార్ ఆఫీస్ ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారంతో యువత కు ప్రజలకు ఈ మాదకద్రవ్యాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. "మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం" అని పిలుస్తారు. మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ మాదక ద్రవ్య అక్రమ రవాణా యొక్క హానికరమైన ప్రభావాల గురించి ప్రజలకు సందేహాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, మున్సిపల్ మేనేజర్ బి. ఎం ప్రసాద్ రావు , శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్.బాలకృష్ణ , శివ కుమార్ , మున్సిపల్ సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట: 26 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, ఉమ్మడి ఎల్లాయగూడెం బోడ మాణిక్యం తండా, మాధవనగర్ కాలనీలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణంలో భాగంగా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధుమధు సుధన్ రెడ్డి, మండల ఉపాధ్య క్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, భూక్య మోహన్ నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్, మాజీ అధ్యక్షుడు బాలాజీ భోజ్య, మాజీ వార్డ్ సభ్యులు ప్రశాంత్, అనీల్ దంజ్య, సంజీవ, అర్జున్, పూల్ సింగ్, రనీజ, స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోజూ పరగడుపునే ఈ జ్యూస్‌ను 30 ఎంఎల్ మోతాదులో తాగితే చాలు.. ఏం జరుగుతుందో మీరే చూస్తారు..!

ఆరోగ్యం పట్ల ప్రస్తుతం చాలా మందిలో శ్రద్ధ పెరిగింది. ఆరోగ్యంగా ఉండేందుకు అనేక పద్ధతులను పాటిస్తున్నారు. వ్యాయామం చేయడంతోపాటు సరైన డైట్ కూడా తీసుకుంటున్నారు. అయితే బరువు తగ్గాలని చూసేవారు, పోషకాలు సమృద్ధిగా కావాలని ఆశించే వారు తమ డైట్‌లో గోధుమ గడ్డి జ్యూస్‌ను కూడా చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గోధుమ గడ్డి జ్యూస్‌ను వారు పోషకాలకు గనిగా అభివర్ణిస్తున్నారు. ఈ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. గోధుమ గడ్డి జ్యూస్‌ను ముందుగా 30 ఎంఎల్‌తో ప్రారంభించాలి. తరువాత అవసరాన్ని బట్టి మోతాదు పెంచుతూ పోవచ్చు. రోజుకు 60 ఎంఎల్ మోతాదులో కూడా దీన్ని తాగవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పోషకాలకు నిలయం..ముందుగా చెప్పినట్లుగానే గోధుమ గడ్డిలో అనేక పోషకాలు ఉంటాయి. కనుక దీని జ్యూస్‌ను తాగితే అనేక పోషకాలను పొందవచ్చు. ముఖ్యంగా ఈ జ్యూస్‌లో విటమిన్లు ఎ, సి, ఇ, కె లతోపాటు బి కాంప్లెక్స్ విటమిన్లు కూడా ఉంటాయి. గోధుమ గడ్డిలో ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, జింక్, సెలీనియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ కూడా అధికంగానే ఉంటాయి. ఈ గడ్డిలో ఉండే క్లోరోఫిల్ రక్తాన్ని శుద్ధి చేసేందుకు సహాయం చేస్తుంది. రక్తంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. గోధుమ గడ్డిలో అనేక అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఈ గడ్డిలో ఉండే పలు రకాల ఎంజైమ్‌లు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. గోధుమ గడ్డిలో అధికంగా ఉండే క్లోరోఫిల్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.
శరీరం శుభ్రంగా..గోధుమ గడ్డిలో ఉండే క్లోరోఫిల్ కారణంగా ఈ జ్యూస్‌ను సేవిస్తుంటే లివర్, కిడ్నీలు, రక్తం క్లీన్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. దీంతో శరీరంలోన్ని అవయవాలు క్లీన్‌గా మారుతాయి. శరీరం డిటాక్స్ అవుతుంది.

## ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయరాదు....

### - డిఇఓ రమేష్ కుమార్



**కల్వకుర్తి:జూన్ 26.** :ప్రైవేటు పాఠశాలలు నియమ నిబంధనలకు లోబడి ఫీజులు వసూలు చేయాలని, కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్.పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భద్రతా, ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనీఫాం విక్రయించవద్దని డిఇఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్ని మాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలోభాగం చేయాలన్నారు. పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు, ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు..

## ఓదెల మోడల్ స్కూల్, హై స్కూల్, కస్తూర్బా విద్యార్థులతో పొత్కపల్లి పోలీసుల ర్యాలీ కార్యక్రమం

**ఓదెల: జూన్ 26** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది, డ్రగ్స్ నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి బాధ్యతగా ఉండాలి, అని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా సే నో టు డ్రగ్స్ అనే నినాదం తో పొత్కపల్లి, ఓదెల మోడల్ స్కూల్, హై స్కూల్, కస్తూర్బా విద్యార్థులతో కలిసి ఎస్సై రమేష్ ఆధ్వర్యం లో ఓదెల సెంటర్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు మరియు ప్రతిజ్ఞ చేయించినారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించడం సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని చుట్టూ జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి వారిలో అవగాహన పెంచాలి. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం ఇప్పుడు పల్లెప్రాంతాలకూ విస్తరించిందనీ, వీటి నుంచి యువతను కాపాడుకోవాలి అని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణాకు సులభ మార్గాలనీ విద్యార్థులు, యువత వీటికి బలవుతున్నారనీ, మత్తులో ఉన్న వ్యక్తి తన చర్యల్ని గుర్తించలేని స్థితికి చేరతాడనీ, ఈ అలవాటు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత జీవితానికి దారితీస్తుందని అన్నారు అంతేకాకుండా సరదా కోసం అయినా డ్రగ్స్ వైపు అడుగు వేయకండనీ, ఇవి కేవలం వ్యక్తిని కాదు, కుటుంబాన్నీ నాశనం చేస్తాయనితెలిపారు. డ్రగ్స్‌కి బలైపోకుండా మీ భవిష్యత్తును కాపాడుకోనీ విజేతలుగా ఎదగండి అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల విద్యాధికారి రమేష్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గార్ల పెద్ద చెరువు శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

**అఖిల పక్షం అధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో రాస్తారోకో.**



**గార్ల: జూన్ 26,** మండలంలోని సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువులో ఆక్రమణకు గురవుతున్న చెరువు భూములకు హద్దులు ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ లు అన్నారు. పెద్ద చెరువులో 766 సర్వే నెంబర్ లో కబ్జా గురవుతున్న చెరువు శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేసి, చెరువు లో అక్రమంగా తీసిన బావుల్లో మోటర్లు తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, టిడిపి ల అధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూ సెంటర్ లో ప్లకార్డులతో రాస్తారోకో నిర్వహించారు. భూ ఆక్రమణ దారులు కొందరు శిఖం భూములను ఆక్రమించుకొని ఇష్ట రీతిన బావులు తీస్తూ మోటర్లు ఏర్పరచుకోవడం వలన ఆయకట్ట రైతులు అనేక ఇబ్బందులు పాలవుతున్నప్పటికీ అధికారులు రైతుల గోడు పట్టించుకోవడంలేదని అందోళన వ్యక్తం చేశారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో అనేక సార్లు అధికారులకు విన్నవించడం, ఆందోళనలు చేపట్టిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఆక్రమణకు గురౌతున్న శిఖం భూములకు శాశ్వత ప్రతిపాదికన హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసి, టిడిపి ల నాయకులు పి.నరసింహారావు, ఎ.వీరాస్వామి, ఎస్.నాగరాజు, యూ.మల్లయ్య, సర్వాన్, జి.సక్రు, మాన్య, సిహెచ్. గణేష్, కత్తి సత్యం, టివివి రాష్ట్ర కార్యదర్శి జె.విశ్వ, అయా పార్టీ ల కార్యకర్తలు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం తో పేదాల సొంత ఇంటి కల సహకారం....

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులమంజూరి పత్రాలు అందజేత..**

**మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య...**

**కాగజ్ నగర్:జూన్ 26,** :ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదింటి సొంత ఇంటి కలను నెరవేరుస్తునం అని అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య అన్నారు . సిర్పూర్ మండలంలోని ఆచెలీ చింతకుంట భూపాల పట్నం గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి కగజ్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య ఆధ్వర్యంలో భూమి పూజా చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని, తూ.చ తప్పకుండా అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు మహిళలకు ఉచిత బస్సౌకర్యం, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ,, రైతు భరోసా, ఒకేసారి రైతుకు 200000 రుణ మాఫీ, ఆరోగ్య శ్రీ లో ఫ్రీ ట్రీట్మెంట్, ఇంకాఎన్నో సంక్షేమ పథకాలు చేస్తుందని మార్కెట్ కమిటి చైర్మన్ సిద్దల దేవయ్య అన్నారు. ఈ కార్యక్ర మం లో హౌసింగ్ ఏఈ సైజొద్దిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమీర్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు తిరుపతి, మాజీ సర్పంచులు, సెక్రటీలు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామస్తులు పాల్గొన్నారు



## టీఎన్‌జీఓల ఎన్నికల అధికారి నందారం ఆధ్వర్యంలో జరిగిన ఫలితాలు విడుదల

**తెలంగాణ నాన్ గెజిటె డ్ ఆఫీసర్స్ యూనియన్**

**సిర్పూర్(టి) యూనిట్ పరిధి నూతన కార్యవర్గం ఎంపిక.**



**సిర్పూర్ (టి).:26 జూన్** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల పరిధిలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూని యన్ ఎన్నికల ప్రక్రియ జూన్ 24/2025 ప్రారంభించి, ఎన్నికల అధికారి నందారం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఈరోజు 26/06/ 2025 టీఎన్జీవోల ఎన్నికల ఫలితాలు విడు దల చేశారు. సిర్పూర్ (టి)యూనిట్ పరిధిలోని అధికారులు పాల్గొని ఎన్ని కలు నిర్వ హించడంతో జరి గిన ఈ ఎన్నికల ఫలితాలు విడుదల చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నా ట్లు అధికారిక ప్రకటన చేశారు అధ్యక్షులుగా డి. దేవరాజ్, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీకాంత్, కార్య దర్శిగా సి.పద్మనాభం బాన, జా యింట్ కార్యదర్శిగా కె. అర్జున్, జాయింట్ కార్యద ర్శురాలిగా బి.మౌనిక, కోశా ధికారిగా ప్రదీప్, పబ్లిక్ రిలే షన్స్ సెక్రటరీగా ఎ.అనంత్రావు, పబ్లిక్ రిలేషన్స్ సెక్ర టరీగా చి.కమలాకర్, కార్య వర్గసభ్యులు, ఈసి. మెంబర్లుగా కె. వెంకన్న కె. విజయ్ కుమార్, డి.సతీష్, వికార్ అహ్మద్, ఎం.వెంక టేష్, కోట కేశవ్, టి. హరి కృష్ణ, కొత్తగా ఎన్నికైన కార్యవర్గం రాబోయే మూడు సంవత్స రాల పాటు పనిచేస్తుంది. ఈ ఎన్నికల ద్వారా సిర్పూర్ టి యూనిట్‌కు నూతన నాయకత్వం లభించింది. ఈ ఎన్నికలు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, సిర్పూర్-టి యూనిట్ పరిధిలో న్యాయ మైన, పారదర్శక పద్ధతిలో జరిగాయని ఎన్నికల అధి కారులు తెలియ జేశారు.

## డార్క్ చాకొలెట్లను తరచూ తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..? తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!

చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. గుండె ఆరోగ్యానికి..డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. డయాబెటిస్ నియంత్రణకు..డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు.

## రిషబ్ పంత్ క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నడు..

# టీమిండియా మాజీ కోచ్ చాపెల్ ప్రశంసల





టీమిండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్, టీమిండియా మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ ప్రశంసలు కురిపించారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలు చేసిన విషయం తెలిసిందే. పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, సెకండ్ ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ టీమిండియా ఐదువికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఈ క్రమంలో మాజీ కోచ్ స్పందిస్తూ పంత్ ఎంసీసీ ప్లేయింగ్ మాన్యువల్‌లో లేని షాట్లు ఆడుతున్నాడని.. అతన్ని తొలిసారి చూసినప్పుడు తనకు ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు గుర్తుకు తెచ్చాడని పేర్కొన్నారు. రిషబ్ చాలా వేగంగా పరుగులు చేస్తాడని.. అతని ప్రదర్శన అద్భుతమని పేర్కొన్నారు. పాత రోజుల్లో సాధ్యం కాదని షాట్లు ఆడడం చూడవచ్చని.. అతన్ని చూడడం ఉత్సాహంగా ఉంటుందని చాపెల్ పేర్కొన్నారు క్రికెట్ మైదానంలో పంత్ ఏం చేయగలడో ఎవరికీ తెలియదని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ తెలిపారు. మొదటి బంతి నుంచి అతని నుంచి ఏమి ఆశించాలో ఎప్పటికీ తెలియదని.. ఏ దశలోనైనా కదులుతూ ర్యాంప్ షాట్స్ ఆడగలడని చెప్పారు. తన బ్యాట్‌తో క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నాడని ప్రశంసించాడు. టీమిండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను సైతం ప్రశంసించాడు. గిల్‌కు ఇది గొప్ప టెస్ట్ మ్యాచ్ అని.. మంచి ఆరంభం లభించిందని.. విచారకరంగా ఫలిత్ భారత్‌కు అనుకూలంగా లేదని పేర్కొన్నాడు. మ్యాచ్‌లో చాలా మంచి విషయాలు ఉన్నాయని.. గిల్ కెప్టెన్‌గా, ఆటగాడిగా గొప్ప ఆరంభం అందుకున్నాడని.. అయితే ఫలితం మాత్రం లభించలేదన్నాడు. క్యాచ్‌లు జారవిడవకుండా ఉండి.. లోయర్ ఆర్డర్ మెరుగైన ప్రదర్శన ఇచ్చి ఉంటే ఫలితం భిన్నంగా ఉండేదని చాపెల్ చెప్పుకొచ్చారు.

## ఆస్పత్రి బెడ్‌పై సూర్యకుమార్. అసలు భారత కెప్టెన్‌కు ఏమైంది





భారత టీ20 టీమ్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బయట పెద్దగా కనిపించడం లేదు. ప్రైవేట్ కార్యక్రమాలకు కూడా హాజరవ్వడం లేదు. ఐపీఎల్-2025 ముగిసినప్పటి నుంచి సూర్యకుమార్ సోషల్ సోషల్ మీడియాలోనూ అంతగా సందడి చేయడం లేదు. దీంతో సూర్య ఏం చేస్తున్నాడోననే సందేహం అభిమానుల్లో నెలకొంది. ఈ తరుణంలో ఆస్పత్రి బెడ్ మీద స్కై ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. దీంతో సూర్య భాయ్‌కు ఏమైంది? అతడు హాస్పిటల్‌కు ఎందుకు వెళ్లాడు? అంతా ఓకేనా.. ఏదైనా ప్రమాదమా? అనే ప్రశ్నలు ఫ్యాన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అసలేం జరిగింది.. సూర్య ఆస్పత్రికి ఎందుకు వెళ్ళాడో చూద్దాం..మ్యాటర్ ఇదే..పొత్తికడుపు నొప్పి లేదా గజ్జల్లో గాయం (స్పోర్ట్స్ హెర్నియా)తో బాధపడుతున్న సూర్యకుమార్ దానికి చికిత్స తీసుకున్నాడు. సతీమణి దేవిషా శెట్టితో కలసి జర్మనీలోని మ్యూనిచ్‌కు వెళ్లిన భారత కెప్టెన్.. గాయానికి అక్కడే ట్రీట్‌మెంట్ చేయించుకున్నాడు. సర్జరీ విజయవంతం అవడంతో ఇదే విషయాన్ని అభిమానులతో పంచుకున్నాడు. టెన్షన్ పడాల్సిందేమీ లేదంటూ ఓకే సింబల్ ఇస్తూ దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు స్కై. దీంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకుంటున్నారు. ఆగస్టు 26న బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ఆడనుంది భారత్. ఆ సిరీస్‌కు ముందు 2 నెలల గ్యాప్ దొరకడంతో స్పోర్ట్స్ హెర్నియాకు ట్రీట్‌మెంట్ చేయించుకున్నాడు సూర్య. బంగ్లాతో సిరీస్ సమయానికి కోలుకొని ఫిట్‌నెస్ సాధించాలని చూస్తున్నాడు. అప్పటివరకు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసంలో ఉంటాడు. రికవర్ అయ్యాకే టీమిండియాతో చేరతాడు.

## సౌదీకి షాక్ ఇచ్చిన బీసీసీఐ, ఈసీబీ..! టీ20 లీగ్‌కు సహాయ నిరాకరణ





భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సౌదీకి షాక్ ఇచ్చాయి. ఆ దేశ టీ20 లీగ్ ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చేందుకు నిరాకరించాయి. సౌదీ టీ20 లీగ్‌ను అడ్డుకునేందుకు రెండుదేశాల బోర్డులు నిర్ణయించాయి. ఈ క్రమంలో రెండు బోర్డులు తమ ఆటగాళ్లు సౌదీ టీ20 ఈగ్‌లో పాల్గొనేందుకు ఎన్‌వోసీ ఇవ్వబోవడం లేదు. సౌదీ టీ20 లీగ్‌లో సుమారు రూ.3,442 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఈ నెలలో లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా కొత్త లీగ్‌ను వ్యతిరేకించే విషయంలో ఐక్యంగా ఉండాలని ఈసీబీ, బీసీసీఐ అంగీకరించినట్లుగా బ్రిటిష్ వార్త పత్రిక గార్డియన్ ఓ కథనాన్ని ప్రచురించింది. కొత్త టోర్నీలో ఆడాలనుకునే ఆటగాళ్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయకూడదని రెండు బోర్డులు అంగీకారానికి వచ్చాయి.ఐసీసీ వద్ద సైతం లాబీయింగ్ చేయాలని నిర్ణయించినట్లు ఆ నివేదిక తెలిపింది. మరోవైపు, క్రికెట్ ఆస్ట్రేలియా లీగ్‌లో సౌదీ భాగస్వామ్యం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తున్నది. నివేదిక ప్రకారం.. సౌదీ అరేబియాకు ఆస్ట్రేలియాకు చెందిన ఎస్ఆర్‌జే స్పోర్ట్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ కొత్త లీగ్‌ను ఏర్పాటు చేసేందుకు 400 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి హామీ ఇచ్చింది. ఇందులో, ఎనిమిది జట్లు ప్రతి సంవత్సరం వేర్వేరు వేదికల్లో నాలుగు టోర్నమెంట్లు ఆడతాయి. దీన్ని టెన్నిస్ గ్రాండ్ స్లామ్‌తో పోలుస్తున్నారు. బిగ్ బాష్ లీగ్ ఫ్రాంచైజీలు పాలకమండలి, రాష్ట్రాల యాజమాన్యంలో ఉన్నందున ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి లాభాలను ఆర్జించడంపై సీఏ ప్రధానంగా లక్ష్యం పెట్టుకున్నది. ఇదిలా ఉండగా.. ఐసీసీ చైర్మన్‌గా జై షా కొనసాగుతున్నారు. ఈ విషయంలో బీసీసీఐకి మద్దతు తెలుపుతారా? లేకపోతే విరుద్ధంగా వెళ్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే, లీగ్ విషయంలో జై షా బీసీసీఐ విజ్ఞప్తికి విరుద్ధంగా వెళ్లే అవకాశం లేదని నివేదిక పేర్కొంది.

## జైస్వాల్‌ను బద్నాం చేయొద్దు.. ఫీల్డింగ్ కోచ్ వార్నింగ్




భారత జట్టు యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ భారీగా విమర్శల్ని మూటగట్టుకుంటున్నాడు. లీడ్స్ టెస్ట్‌లో అతడు చేసిన నిర్వాకంపై విమర్శకులే కాదు.. మాజీ క్రికెటర్లు, అభిమానులు కూడా సీరియస్ అవుతున్నారు. భారత జట్టు కొంపముంచాడంటూ అతడ్ని దుయ్యబడుతున్నారు. ఒకటి, రెండు కాదు.. ఏకంగా 4 క్యాచులు డ్రాప్ చేయడం ద్వారా తొలి టెస్ట్‌లో భారత జట్టును ముంచేశాడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత చెత్త ఫీల్డింగ్ చేసేవాళ్లను టీమ్‌లోకి ఎందుకు తీసుకుంటారంటూ ఏకిపారేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెన్ ఇన్ బ్లూ మాజీ ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ స్పందించాడు. జైస్వాల్‌కు అతడు అండగా నిలిచాడు. మరి.. శ్రీధర్ ఏమన్నాడో ఇప్పుడు చూద్దాం..విమర్శించడం సులువు.తీవ్ర ఒత్తిడి ఉండే అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటివి జరుగుతుంటాయని, జైస్వాల్‌ను బద్నాం చేయడం సరికాదన్నాడు ఆర్ శ్రీధర్. 'జైస్వాల్ అద్భుతమైన ఫీల్డర్. గల్లీలో అతడి క్యాచింగ్ సూపర్బ్‌గా ఉంటుంది. అతడు ఫీల్డింగ్‌లో పెద్దగా తప్పులు చేయడు. కానీ రెండు మ్యాచులు మాత్రం భిన్నంగా సాగాయి. మెల్‌బోర్న్‌తో పాటు లీడ్స్ టెస్ట్‌లో జైస్వాల్‌కు ఏదీ కలసిరాలేదు. బంగ్లాదేశ్‌తో పాటు కాన్పూర్ టెస్ట్‌లో అతడు స్టన్నింగ్ క్యాచెస్ అందుకున్నాడు. కామెంట్రీ బాక్స్‌లో కూర్చొని విమర్శలు చేయడం చాలా సులువు. కానీ ఆటగాళ్లు కఠిన పరిస్థితుల్లో ఉన్నారనేది అర్థం చేసుకోవాలి. భారత జట్టులోని చాలా మంది ప్లేయర్లకు ఇది తొలి ఇంగ్లండ్ పర్యటన అని గుర్తుంచుకోవాలి' ఈ నేపథ్యంలో మెన్ ఇన్ బ్లూ మాజీ ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ స్పందించాడు. జైస్వాల్‌కు అతడు అండగా నిలిచాడు. మరి.. శ్రీధర్ ఏమన్నాడో ఇప్పుడు చూద్దాం.. విమర్శించడం అని శ్రీధర్ చెప్పుకొచ్చాడు.అదే దెబ్బకొట్టింది..జైస్వాల్ తప్పులు చేశాడనే ముందు గతంలో అతడి ఫీల్డింగ్ ప్రదర్శనల్ని ఒకసారి గుర్తుచేసుకోవాలని ఆర్ శ్రీధర్ పేర్కొన్నాడు. అయితే లీడ్స్ టెస్ట్‌లో ఓవరాల్‌గా భారత ఫీల్డింగ్ బాగోలేదన్నాడు మాజీ ఫీల్డింగ్ కోచ్.పరిస్థితుల్లో ఉన్నారనేది అర్థం ఈ మ్యాచ్‌లో టీమిండియా గ్రౌండ్ ఫీల్డింగ్ సరిగ్గా లేదన్నాడు ఆర్ శ్రీధర్. క్యాచులు పట్టడం వేరే విషయమని.. కానీ గ్రౌండ్ ఫీల్డింగ్‌లో విఫలమవడం అర్థం కావడం లేదన్నాడు. చాలా పరుగులు లీక్ చేశారని, ఇది రిజల్ట్‌పై ప్రభావం చూపిందన్నాడు.

# గంభీర్‌కు టెస్టింగ్!



కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు' అన్నట్లు భారత క్రికెట్ చీఫ్ కోచ్ గౌతం గంభీర్ పేలవ ప్రస్థానానికి వేల ప్రశ్నలు! ఏ ముహూర్తాన టీమ్ఇండియా కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడో గానీ ఎవరూ కలలో ఊహించని పరాజయాలను గంభీర్ మూటగట్టుకున్నాడు. దిగ్గజ రాహుల్ ద్రవిడ్ తర్వాత భారీ అంచ నాలతో కోచ్‌గా వచ్చిన గంభీర్ అంతే వేగంగా ప్రభ కోల్పోతున్నాడు. మెంటార్‌గా 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్ టైటిల్ గెలువడంలో కీలకంగా వ్యహహరించిన గంభీర్ అదే ఊపుతో భారత జట్టుకు కొత్త జోష్ తీసుకొస్తాడని అందరూ ఊహించారు. కానీ ఇక్కడే సీన్ రివర్స్ అయ్యింది. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో అంతోఇంతో నెట్టుకొస్తున్న ఈ మాజీ క్రికెటర్.. టెస్టుల్లో ఘోర ఓటములను చవిచూస్తున్నాడు. ఇప్పటి వరకు గంభీర్ కోచ్‌గా 11 టెస్టులాడిన టీమ్ఇండియా ముచ్చటగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచి ఏడింటిలో ఓటమిపాలైంది. బంగ్లాదేశ్‌పై రెండు మ్యాచ్‌లు, ఆస్ట్రేలియాపై ఒకటి గెలిచిన భారత్ తమ టెస్టు ప్రస్థానంలో ఎన్నడూ ఊహించని రీతిలో ఓడి విమర్శల పాలైంది. తాజాగా ఇంగ్లండ్‌తో లీడ్స్ టెస్టులోనూ భారత్ చేజేతులా ఓడి సిరీస్‌లో శుభారంభం చేయలేకపోయింది.భారత క్రికెట్ జట్టులో ప్రతిభ కల్గిన ప్లేయర్లకు కొదువలేదు. కావాల్సిందల్లా వారిని సరైన మార్గంలో నడిపించడమే. ఇక్కడ కావాల్సింది మెండైన అనుభవమే. రవిశాస్త్రి, అనిల్‌కుంబ్లే, రాహుల్ ద్రవిడ్ కోచింగ్ శైలిని చూసిన భారత క్రికెట్ అభిమానులకు గౌతం గంభీర్ స్టయిల్ ఏ కోశాన నచ్చడం లేదు. తాను భారత్‌కు ఆడే సమయంలోనే మిగతా ప్లేయర్లతో పోలిస్తే మైదానంలో అందరికంటే భిన్నంగా కనిపించిన గంభీర్ కోచింగ్‌లోనూ కొత్త హంగులు తీసుకొస్తాడని సగటు అభిమాని ఆశించాడు. కానీ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా సాగుతున్నది. వచ్చి రావడంతోనే ఒక్కో సీనియర్ ప్లేయర్‌కు చెక్ పెట్టుకుంటూ వచ్చిన గంభీర్ తనదైన టీమ్‌ను తయారు చేసుకోవడంలో ఒకింత సఫలీకృతడయ్యాడు.ముఖ్యంగా 'రొకో' ద్వయంగా పేరొందిన రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీని పొమ్మనకుండా పొగపెట్టి అనుకున్నది సాధించాడు. అంతగా అనుభవం లేని శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా చేయడంలో కీలకంగా వ్యవహరించిన గంభీర్.. టీమ్ఇండియాను గెలుపు బాట పట్టించలేకపోతున్నాడు. ద్రవిడ్ కోచ్‌గా ఉన్నప్పుటి టీమ్ఇండియాకు.. ఇప్పటి జట్టుకు స్పష్టమైన తేడా కనిపిస్తున్నది. రవిశాస్త్రి, ద్రవిడ్ కోచింగ్‌లో ప్లేయర్లందరూ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తూ ఎంతటి ప్రత్యర్థినైనా మట్టికరిస్తామన్న ధీమాతో ఉండేవారు. కానీ గంభీర్ రంగప్ర వేశంతో సీన్ పూర్తిగా మారిపోయింది. స్వదేశంలో బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ మినహాయిస్తే.. ఇప్పటి వరకు గంభీర్ కోచింగ్ లో చెప్పుకోదగ్గ విజయాలేమీ లేకపోవడం గమన్హారం.చారిత్రక అపజ యాలే!గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత భారత్ టెస్టుల్లో సాధించిన విజయాలకంటే, ఎదుర్కొన్న అపజయాలే ఎక్కువ. సుదీర్ఘ దేశ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఎదురవ్వని ఓటములను టీమ్ఇండియా మూటగట్టుకుంది. ముఖ్యంగా సొంతగడ్డపై న్యూజిలాండ్‌పై మూడు టెస్టుల్లో క్లీన్‌స్వీప్ పరాజాయం. పుట్టి బుద్ధి ఎరిగినప్పటి నుంచి కివీస్‌పై టీమ్ఇండియాకు ఇదే ఘోరాతి ఘోర ఓటమి. కివీస్ క్రికెటర్లు కలలో ఊహించని విధంగా ట్రోఫీ(బీజీటీ)లో టీమ్ఇండియా సిరీస్ ఓటమి. అప్పటి వరకు వరుసగా రెండు సార్లు ఆస్ట్రేలియాను వారి సొంత ఇలాఖాలోనే మట్టికరిపించి హ్యాట్రిక్ లక్ష్యంగా బరిలోకి దిగిన టీమ్ఇండియా ఎవరూ ఊహించని రీతిలో ఓటమిపాలైంది. ఆసీస్‌కు దుర్భేధ్యమైన కోటగా పేరుగాంచిన పెర్త్‌లో విజయదుందుభి మోగించిన భారత్.. సిరీస్‌లో అదే ఒరవడి కొనసాగించలేకపోయింది. రోహిత్ గైర్హాజరీలో పెర్త్‌లో చారిత్రక విజయాన్నందించిన బుమ్రా. .తన అద్భుత బౌలింగ్‌తో కంగారూలకు ముచ్చెమటలు పట్టించాడు. సిరీస్‌లో మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడు ఓడి ఒక డ్రా చేసుకున్న ముచ్చట.బెడిసికొడుతున్న ప్రయోగాలు : గంభీర్ చేస్తున్న ప్రయోగాలు మొదటికే మోసం చేస్తున్నాయి. తాను చీఫ్ కోచ్‌గా రావాలంటే వీళ్లు ఉంటేనే వస్తానంటూ బోర్డుకు షరతులు పెట్టి సాధించుకున్న గంభీర్.. అనుకున్న ఫలితాలు సాధించడంలో ఘోరంగా విఫలమవుతున్నాడు. బీజేపీ పెద్దల మద్దతుతో ద్రవిడ్ స్థానంలో కోచ్‌గా వచ్చిన గంభీర్ అనతికాలంలోనే అప్రదిష్టను మూట గట్టుకున్నాడు. జంబో కోచింగ్ బృందంతో భారత్‌ను నడిపిస్తున్న గంభీర్..బీసీసీఐకి ప్రతిబంధకంగా మారాడు. రోహిత్, కోహ్లీని సాగనంపి తనదైన సామ్రాజ్యాన్ని నిర్మించుకుందామనుకున్న గంభీర్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో టీమ్ఇండియా తరఫున ఐదు సెంచరీలు నమోదైనా..ఓటమి వైపు నిలువడం అభిమానులను కలిచివేసింది. ఇంగ్లండ్‌పై దాదాపు అన్ని సెషన్లలో ఆధిపత్యం ప్రదర్శించినా లీడ్స్‌లో మనకు ఓటమి ఎదురుకావడం గంభీర్ కోచింగ్ శైలిపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. బ్యాటర్‌గా గిల్ తొలి మ్యాచ్‌లో సఫలమైనా జట్టును గెలుపు తీరాలకు చేర్చడంలో విఫలమయ్యాడుబ్యాటింగ్‌లో రాణిస్తున్నా..సెషన్ సెషన్‌కు మారే ఆటతీరుకు అనుగుణంగా ఎత్తుకు పైఎత్తులు వేయడంలో కెప్టెన్ గిల్ ఇంకా ఓనమాల దశలోనే ఉన్నాడు. సరిగ్గా మూడేండ్ల క్రితం ఇంగ్లండ్‌కు ఇంగ్లండ్‌లోనే ముచ్చెమటలు పట్టించిన కోహ్లీ లేని లోటు టీమ్ఇండియాలో స్పష్టంగా కనిపిస్తున్నది. లార్డ్స్ టెస్టులో తాను అనుకున్నట్లు 60 ఓవర్ల పాటు నరకం చూపించిన కోహ్లీ తెగువ..ఇప్పుడు భారత్‌కు కరువైంది. వికెట్ పడగానే బెబ్బులిలా గర్జిస్తూ ప్రత్యర్థి వెన్నులో వణుకు పుట్టించే కోహ్లీ లేకపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. గిల్ స్థానంలో కోహ్లీ ఉండి ఉంటే తొలి టెస్టులో భారత్‌దే విజయంటూ సోషల్‌మీడియాను హోరెత్తిస్తున్నారు. మరోవైపు బజ్‌బాల్‌తో టెస్టు ఆటతీరును మార్చేసిన ఇంగ్లండ్ అదే దూకుడుతో భారత పనిపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.

## సగం ధరకే మలేరియా వ్యాక్సిన్.. ప్రకటించిన భారత్ బయోటెక్ చైర్మన్.




ప్రపంచంలోనే తొలి పిల్లల మలేరియా వ్యాక్సిన్ తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకు రానున్నట్లు భారత్ బయోటెక్ ప్రకటించింది. హైదరాబాద్‌కు చెందిన ఫార్మా దిగ్గజం 2028 నాటికి వ్యాక్సిన్ ధరను సగానికి పైగా తగ్గిస్తామని ప్రకటించింది. దాంతో వ్యాక్సిన్ రూ.429కే అందుబాటులోకి రానున్నది. భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, జీఎస్‌కే పీఎల్‌సీ తాము అభివృద్ధి చేస్తున్న ఆర్‌టీఎస్-ఎస్ వ్యాక్సిన్‌ను తగ్గిస్తామని ప్రకటించాయి. గతంలో వ్యాక్సిన్ ధర రూ.859కు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ధర కనీసం 60శాతం తగ్గనున్నది.రెండు కంపెనీలు వ్యాక్సిన్ల తయారీ ప్రక్రియను మెరుగుపరచడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం, ఖర్చులను తగ్గించుకొని తక్కువ లాభాల ద్వారా వ్యాక్సిన్‌ను 2028 నాటికి వ్యాక్సిన్‌ను తగ్గిస్తామని రెండు కంపెనీలు ప్రకటించాయి. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆఫ్రికా, భారత్ వంటి ప్రభావిత దేశాల్లో పిల్లలకు మలేరియా సోకకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్లు వేయనున్నారు. వాస్తవానికి ఏటా ఐదులక్షల మందికిపైగా పిల్లలు మలేరియా బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఆఫ్రికాలో పిల్లలకు తక్కువ ధరకే మలేరియా వ్యాక్సిన్లు అందించేందుకు వ్యాక్సిన్ అలయన్స్ (గ్లాక్సోస్మిత్‌క్లైన్) గవి అనే స్వచ్ఛంద సంస్థ పని చేస్తోంది.ఈ సంస్థకు జీఎస్‌కే వ్యాక్సిన్లు సరఫరా చేస్తూ వస్తున్నది. ఈ సందర్భంగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ.. జీఎస్‌కే, పాత్ తదితర ఫార్మా కంపెనీలు కలిసి ఆర్‌టీఎస్-ఎస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ వ్యాక్సిన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం లభించిందని.. జేఎస్‌కే ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని భారత్ బయోటెక్‌కు బదిలీ చేసిందని చెప్పారు. వ్యాక్సిన్‌ను తయారు చేసేందుకు గవికి సరఫరా చేసేందుకు 2021లోనే ఒప్పందం కుదిరిందన్నారు. వ్యాక్సిన్ల తయారీ, అభివృద్ధి కోసం భారత్ బయోటెక్ 200 మిలియన్ల పెట్టుబడి పెట్టిందన్నారు.చారిత్రాత్మక ప్రకటన ద్వారా కోట్లాది మంది పిల్లలు, కుటుంబాలను మలేరియా భూతం నుంచి కాపాడబోతున్నామన్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, ప్రక్రియ మెరుగుదలలు, చౌకైన తయారీ పద్ధతులు, కనీస లాభ విధానం ద్వారా ఈ ధర తగ్గింపు సాధ్యమైంది. మలేరియాను ఎదుర్కోవడానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొన డానికి 2021 నుంచి భారత్ బయోటెక్‌తో కలిసి పనిచేస్తున్నామని జీఎస్‌కే చీఫ్ గ్లోబల్ హెల్త్ ఆఫీసర్ థామస్ బ్రూయర్ అన్నారు.

## వ్యాపారం ప్రారంభించాలని అనుకుంటున్నారా
## ఈ ప్రభుత్వ పథకాలతో త్వరగా లోన్ పొందండి





మీరు మీ స్వంత వ్యాపారం ప్రారంభించాలని ఆలోచిస్తున్నట్లయితే, ప్రభుత్వ రుణ పథకాల ద్వారా సులభంగా రుణం పొందవచ్చు. చాలా మందికి వ్యాపారం చేయాలని ఉంటుంది. కానీ, సరైన రుణాలు అందకపోవడంతో కొంతమంది వెనకడుగు వేస్తారు. అయితే, అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలను అందుబాటులోకి తెచ్చింది. అయితే, మీరు ఈ పథకాల ద్వారా సులభంగా రుణాలు పొంది, మీ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు లేదా అభివృద్ధి చేయవచ్చు.క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్‌క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ అనేది చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం. ఈ పథకం ఎంఎస్‌ఎంఇ లకు ఎటువంటి హామీ లేదా భద్రత అవసరం లేకుండా రుణాలు ఇస్తుంది. ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు లోన్ పొందవచ్చు.బ్యాంక్ క్రెడిట్ ఫెసిలిటేషన్ స్కీమ్కేంద్ర ప్రభుత్వం బ్యాంక్ క్రెడిట్ ఫెసిలిటేషన్ స్క్రీముణాలను అందిస్తుంది. ప్రభుత్వ ఒప్పందంతో కూడిన బ్యాంకుల ద్వారా త్వరగా రుణం పొందవచ్చు.సిడ్బీ మేక్ ఇన్ ఇండియా లోన్ఈ స్కీం అందించే రుణం ద్వారా వ్యాపారాలను వెంటనే ప్రారంభించవచ్చు. ముఖ్యంగా, పెట్టుబడితో పాటుగా నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం, సౌకర్యాలను అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. స్టాండప్ ఇండియా స్కీమ్షెడ్యూల్డ్ క్యాస్ట్, మహిళా పారిశ్రామికవేత్తల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ట్రేడింగ్, తయారీ, సర్వీసెస్ వంటి మొదలైన రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి స్టాండప్ ఇండియా స్కీమ్ రుణాన్ని అందిస్తుంది. ఈ పథకం ద్వారా రూ. 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు రుణాన్ని పొందవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మురుగన్ పుస్తకంతో దర్శనమిచ్చిన ఎన్టీఆర్.. ఆ సినిమా కోసమేనా

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన "మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ అనే పుస్తకం కనిపించింది.అక్కడ ఇలా చేతిలో మురుగన్ పుస్తకం కనిపించింది. అంటే అప్పుడే ప్రిపరేషన్ స్టార్ట్ చేశారా? అని అంతా అనుకుంటున్నారు. ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 బ్యాలెన్స్ షూటింగ్‌ను ఫినిష్ చేయడానికి ముంబైకి వెళ్లినట్టుగా సమాచారం. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఇక ఎన్టీఆర్ తెరపై గాడ్ ఆఫ్ వార్‌గా కనిపించబోతోన్నారు. ఇప్పటికే ప్రిపరేషన్ కూడా మొదలైందని అర్థం అవుతోంది. త్రివిక్రమ్ ప్రీ ప్రొడక్షన్ పనులు, ఇతర నటీనటుల్ని సెట్ చేసుకునే పనిలో పడ్డారని తెలుస్తోంది. అంతలోపు ఎన్టీఆర్ ఇక మురుగన్ కథను తెలుసుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకే ఇలా మురుగన్ పుస్తకాన్ని పట్టుకుని తిరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ ముంబైకి వెళ్లినట్టుగా కనిపిస్తోంది.




## తమన్నా మాజీ ప్రియుడితో దంగల్ బ్యూటీ డేటింగ్. క్లారిటీ ఇదే



ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల ప్రేమ, పెళ్లి వ్యవహారాలు ఓ పట్టాన అర్థం కావడం లేదు. అప్పుడే ప్రేమ అంటారు అంతలోనే బ్రేకప్ అంటారు. కొద్ది రోజులకి వేరే వ్యక్తితో ఎఫైర్ ఇవన్నీ ఈ మధ్య కామన్ అయ్యాయి. అయితే తమన్నా భాటియా మాజీ లవర్ దంగల్ బ్యూటీతో ప్రేమలో పడ్డాడనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తమన్నా- విజయ్ వర్మ లవ్ స్టోరీపై ఒకప్పుడు బాలీవుడ్ అంతా చర్చించింది. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో వీరిద్దరూ క్లోజ్ అయ్యారని, ఆ తర్వాత నిజంగానే ప్రేమలో ఉన్నారని వారు స్వయంగా వెల్లడించారు. తమన్నా విజయ్‌ను తెగ పొగిడితే, విజయ్ కూడా ఆమె గురించి ఓపెన్‌గా మాట్లాడాడు. ఒక దశలో ఇద్దరూ కలిసే ఈవెంట్స్, పార్టీలు అటెండ్ చేస్తూ "క్యూట్ కపుల్"గా కనిపించారు. అయితే, ఈ మధ్య ఇద్దరూ పబ్లిక్‌గా కలిసి కనిపించడం మానేశారు. వాటిపై ఎవ్వరూ అధికారిక ప్రకటన చేయకపోయినా, వీరి సన్నిహితులు మాత్రం "వీరు విడిపోయారు" అని అంటున్నారు. బాలీవుడ్ బజ్ ప్రకారం చూస్తే.. విజయ్ వర్మ ఇప్పుడు మరో నటి ఫాతిమా సనా షేక్‌తో రిలేషన్‌లో ఉన్నాడని జోరుగా వార్తలు వచ్చాయి. ఇటీవల వీరిద్దరూ ముంబైలో ఓ కేఫ్ దగ్గర ఎంతో క్లోజ్‌గా కనిపించారని చెబుతున్నారు. దీంతో వీరి మధ్య కొత్త సంబంధం మొదలైందని ఊహాగానాలు మొదలయ్యాయి. విజయ్ %-% ఫాతిమా కలిసి 'గుస్తాఖ్ ఇష్క్' అనే సినిమాలో నటిస్తున్నారని, షూటింగ్ సందర్భంగానే వారు క్లోజ్‌గా కనిపించారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ మంచి ఫ్రెండ్స్ మాత్రమేనని, ప్రేమ వ్యవహారమేమీ లేదని కొందరు చెబుతున్నారు.అయితే రూమర్స్ జోరుగా స్ప్రెడ్ అవుతున్న నేపథ్యంలో ఫాతిమా తాను నటించిన 'మెట్రో ఇన్ డినో' ప్రచార కార్యక్రమాల్లో .. తాను ఇంకా ఒంటరిగానే ఉన్నానని ధృవీకరించారు. ఒకరితో రిలేషన్ షిప్ కొనసాగించాలి అంటే ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు గౌరవించుకోవాలని చెప్పింది. ఒకరి ఆలోచనలు, అభిప్రాయాలను చర్చించుకొని ఇద్దరూ సమానంగా రాజీకి రావాలని కూడా చెప్పుకొచ్చింది. మరి మీ ఆలోచనలకి సరిపోయే వ్యక్తి మీకు దొరికాడా అన్నప్రశ్నకి ఫాతిమా అచ్చే లడ్కే హై హాయ్ నై యార్%ౌ% కోయి భీ నహీ హై మేరీ లైఫ్ మే.. ఫిల్మోన్ మే అచ్చే హోతే హై అని చెప్పుకొచ్చింది. అంటే ఆమె మాటలని బట్టి చూస్తే తాను ఇంకా సింగిల్ అని అర్థమవుతుంది. ఫాతిమా సనా షేక్‌కి 'దంగల్' సినిమాతో ఫుల్ ఫేమస్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత ఆమె 'థగ్స్ ఆఫ్ హిందుస్థాన్', 'లూడో', 'థార్', 'సామ్ బహదూర్' వంటి సినిమాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది.

## నెవ్వర్ బిఫోర్ అనేలా రష్మిక.. యోధురాలిగా నేషనల్ క్రష్

రష్మిక ప్రస్తుతం కుబేర మూవీతో ట్రెండ్ అవుతున్నారు. ఆమె నటించిన చిత్రాలకు ఇప్పుడు మంచి డిమాండ్ ఏర్పడుతోంది. ఆమె ఏ సినిమాలో ఉంటే ఆ సినిమా బ్లాక్ బస్టర్ అన్న పేరు సంపాదించుకున్నారు. పుష్ప, యానిమల్, ఛావా, పుష్ప 2 ఇలా అన్ని చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. అన్నీ కూడా మినిమం 500 కోట్లు కొల్లగొట్టాయి. అలా వందల కోట్లు కొల్లగొట్టిన చిత్రాలన్నీ కూడా రష్మిక ఖాతాలోనే పడుతున్నాయి. రీసెంట్‌గా కుబేర అంటూ ఆడియెన్స్ ముందుకు వచ్చారుకుబేర చిత్రంలో రష్మిక పోషించిన పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సమీరా పాత్రలో రష్మిక ఎంతో అద్భుతంగా నటించారని అంతా కొనియాడారు. స్టార్ హీరో, హీరోయిన్ అని చూడకుండా ఈ చిత్రంలో ధనుష్, రష్మిక ఇద్దరూ కూడా డంప్ యార్డ్, చెత్త కుప్పలో చేసిన సీన్లకు అందరూ ఫిదా అవుతున్నారు. ఇక రష్మిక నటిగా ఈ చిత్రంతో మరో స్థాయికి వెళ్లిందని ఆడియెన్స్ అంతా ఆమె మీద ప్రశంసలఝల్లుని కురిపిస్తున్నారు.వంద కోట్లతో కుబేర ఇప్పుడు దూసుకుపోతోంది. దీంతో రష్మిక మరోసారి లక్కీ హ్యాండ్ అని, లక్కీ గర్ల్ అని, గోల్డెన్ హ్యాండ్ అని అనిపించుకుంటోన్నారు. ఇక ఇలాంటి టైంలోనే రష్మిక తన కొత్త మూవీకి సంబంధించిన ప్రకటన చేసేశారు. అసలు ఈ మూవీ గురించి ఇంత వరకు ఎక్కడా కూడా చర్చల్లోకి రాలేదు. తెలుగులో రష్మిక ఆల్రెడీ ది గర్ల్ ఫ్రెండ్ అనే ఓ చిత్రాన్ని చేస్తున్నారన్న సంగతి తెలిసిందే.ఇక ఇతర భాషల్లో రష్మిక చేస్తున్న ప్రాజెక్టుల గురించి ఎక్కువగా బయటకు రాలేదు. ఇక ఇప్పుడు రష్మిక కొత్త ప్రాజెక్ట్ డీటైల్స్ కొన్ని బయటకు వచ్చాయి. రీసెంట్‌గా వదిలిన ప్రీ లుక్ పోస్టర్ చూస్తుంటే రష్మిక పాత్ర ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. ఓ యోధురాలిగా రష్మిక కనిపించనున్నారు. చుట్టూ ఉన్న వాతావరణం, ఎదురుగా వస్తున్న శత్రువులు, చేతిలో ఉన్న ఆ ఆయుధం ఇవన్నీ చూస్తుంటే రష్మిక ఈ చిత్రంలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చేయబోతోన్నట్టుగా కనిపిస్తోంది. మరి ఈ మూవీకి నిర్మాతలు ఎవరు? దర్శకుడు ఎవరు? ఇతర క్యాస్టింగ్ సంగతులు ఏంటి? అన్నది రేపు ఉదయం తెలియనున్నాయి.




## సబ్‌స్క్రిప్షన్‌ల పేరుతో దందా.. ప్రైమ్ వీడియో డిజిటల్ స్కాం

ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియాపై వినియోగదారుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఏడాదికి రూ.1,499 చెల్లించి ప్రైమ్ వీడియో సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నాక కూడా, కొత్త సినిమాలు చూడటం కోసం, అదనపు ఛానెల్స్ యాక్సెస్ చేయడం కోసం మళ్లీ డబ్బులు వసూలు చేయడాన్ని వినియోగదారులు తీవ్ర మోసంగా అభివర్ణిస్తున్నారు.ప్రైమ్ వీడియో వార్షిక సభ్యత్వం రూ.1,499 చెల్లించిన తర్వాత కూడా కొన్ని సినిమాలు, సిరీస్‌లు చూడాలంటే అదనంగా చెల్లించాలని ప్రైమ్ షరతు విధించింది. అలాగే యూరోస్ నౌ డిస్కవరీం , లయన్స్‌గేట్ ప్లే వంటి ఛానెల్స్ చూడాలంటే సబ్‌స్క్రిప్షన్‌తో పాటు మరిన్ని డబ్బులు చెల్లించాలనే నిబంధన పెట్టింది.ఇవే కాకుండా, ప్రస్తుతం ప్రైమ్ వీడియోలో కొత్తగా వస్తున్న ప్రకటనలను రద్దు చేసుకోవాలనుకుంటే, అదనంగా సంవత్సరానికి రూ.699 చెల్లించాల్సి వస్తోంది. దీంతో దాదాపు ప్రైమ్ వీడియో ద్వారానే ఒక వినియోగదారుడికి సుమారు రూ.4,000 పైగా ఖర్చు వస్తుందని, ఇది సబ్‌స్క్రిప్షన్ పేరుతో జరుగుతున్న 'నెక్స్ట్ లెవెల్ స్కామ్' అని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు




## అఖిల్ 'లెనిన్' శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ భోర్సే

టాలీవుడ్ యువ హీరో అక్కినేని వారసుడు అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్'. ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తుండగా, అఖిల్ సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ గ్రామీణ నేపథ్యంలో ఆకట్టుకుంది. అయితే, ఈ సినిమా నుంచి శ్రీలీల తప్పుకున్నట్లు వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. హిందీ, తమిళ సినిమాల కోసం డేట్స్ కేటాయించడం కష్టంగా మారడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కొత్త కథానాయిక పేరు వినిపిస్తుంది. మిస్టర్ బచ్చన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన భామ భాగ్యశ్రీ భోర్సే లెనిన్ సినిమాలో కథానాయికగా నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## 'బిచ్చగాడు 3' విడుదల ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ

తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'మార్గన్' క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్.అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధాన మిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించన ఎన్నారుశ రీరాలు నల్లగా మారి ప్రాణాలు . దర్యాపు లో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం. ఈ సినిమాలో విజయ్ ఆంటోనీ మేనల్లుడు అజయ్ దిశాన్ విలన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.




## ఒకే వేదికపై సందడి చేయనున్న విజయ్ దేవరకొండ, రామ్ చరణ్

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రామ్ చరణ్ ఒకే వేదికపై సందడి చేయనున్నారు. డ్రగ్స్ వ్యతిరేకంగా ఈ నటులు తమ గొంతు కలుపనున్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ ప్రత్యేక అతిథులుగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం జూన్ 27న, సాయంత్రం 4 గంటలకు శిల్పకళా వేదికలో జరగనుంది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ప్రముఖ సినీ తారలు హాజరుకావడం ద్వారా ఈ సందేశం మరింత మందికి చేరుతుందని భావిస్తున్నారు.



## కన్నప్ప రిలీజ్.. మనోజ్ పోస్ట్ వైరల్.

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ ఎట్టకేలకు పూర్తై విడుదలకు సిద్ధమైంది. మంచు విష్ణు టైటిల్ పాత్ర పోషించిన ఈ చిత్రంలో భారీ తారాగణం నటించింది. మహాభారతం సీరియల్ ఫేం ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. పాన్ ఇండియా స్థాయిలో ఈ నెల 27న విడుదల కానుంది. కన్నప్ప టీమ్‌కు మంచు మనోజ్ శుభాకాంక్షలు చెప్పారు. సినిమా పెద్ద హిట్ కావాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ మనోజ్ పోస్ట్ చేశారు."కన్నప్ప' చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా కోసం నాన్న, ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు ఎంతో శ్రమను, ప్రేమను పెట్టి ఎంతో కష్టపడి పని చేశారు. ఇది బ్లాక్ బస్టర్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.. మా లిటిల్ ఛాంప్స్ అరి, వివి, అవ్రామ్‌ల అందమైన జ్ఞాపకాలను వెండితెరపై చూడటానికి ఎంతో ఎగ్జైటింగ్‌గా ఎదురుచూసున్నా. తనికెళ్ల భరణి గారి జీవితకాల కల జీవం పోసుకుని, శుక్రవారం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. మంచి మనసున్న ప్రభాస్, లెజెండరీ నటులు మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభుదేవా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు చెబుతున్నా. ఈ సినిమా కోసం ఈ టీమ్ అంతా చేసిన సహకారం, ప్రాజెక్ట్‌పై చూపించిన ప్రేమ, నమ్మకం ఎంతో గొప్పవి. సినిమా చూడడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఈ ప్రయాణానికి ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా" అని మంచు మనోజ్ ఎక్స్‌వేదికగా షేర్ చేశారు.మంచు మనోజ్ చేసిన ఈ పోస్ట్‌లో ఎక్కడా తన సోదరుడు, 'కన్నప్ప' కథానాయకుడు మంచు విష్ణు పేరును ప్రస్తావించకపోవడం చర్చనీయాంశమైంది. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో నెలకొన్న పరిస్థితులు అందరికీ తెలిసినవే. విష్ణుకి, మనోజ్‌కి మధ్య తరచూ మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంచు మనోజ్ 'కన్నప్ప' చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేయడం వైరల్ అవుతోంది. జూన్ 27న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.




Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861